



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి
వికారాబాద్
మేడ్చల్

శుక్రవారం 26 సెప్టెంబర్ 2025 పేజీలు 12


# సన్న, చిన్నకారు రైతుల భూములు రోడ్డు పాలు...

- ఆర్ఆర్ఆర్ వద్దు-మా భూములు మాకు కావాలి..
- నేను లీడర్‌ను కాదు-సేవకుడిని
- ఆర్ఆర్ఆర్ భూ బాధితులకు అండగా ఉంటా
- చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి



**పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** రీజినల్ రింగ్ రోడ్డు, రేడియల్ భూ బాధితులకు అండగా ఉంటానని చేవెళ్ల ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని రాకంచెర్ల శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయ ప్రాంగణంలో భూభాధితులు, అఖిలపక్ష నాయకులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీజినల్ రింగ్ రోడ్డు కొరకు కేంద్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తే,రాష్ట్ర ప్రభుత్వం భూసేకరణ చేసిందని తెలిపారు.అభివృద్ధి కొరకు కేంద్ర ప్రభుత్వం రింగురోడ్ ఇస్తే కాంగ్రెస్ నాయకులు రాక్షస రోడ్డు చేశారని ఎద్దేవా చేశారు. ఈ ప్రాంత నాయకులు మేమే చేసాము మేమే తెచ్చాము అని గొప్పలు చెప్పుకుంటున్నారని మండిపడ్డారు.ఆర్ఆర్ఆర్ నూతన అలైన్మెంట్ తో రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్ అలైన్మెంట్ను మార్చి భూ బాధితులకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. మిగతా 3లో

జిల్లాలో 17 మద్యం దుకాణాలకు

# రిజర్వేషన్స్ కేటాయింపు...

- నూతన వైన్స్ కు నేటి నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్ 23న లాటరీ పద్ధతి ద్వారా మద్యం దుకాణాల కేటాయింపు - కలెక్టర్ ప్రతీక్ జైన్




**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** జిల్లాలో నూతన మద్యం పాలసి 20 25 -27 సంవత్సరానికిగాను 59 మద్యం దుకాణాలకు సంబంధించి 17 మద్యం దుకాణాలను రిజర్వేషన్ క్రింద కేటాయించడం జరిగిందని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. గురువారం వీడియో కాన్ఫరెన్సు హాలులో అబ్కారి శాఖ అధ్వర్యంలో చేపట్టిన వికారాబాద్ జిల్లాలో నూతన మద్యం దుకాణాల కేటాయింపులో ఎస్సి క్యాటగిరికి 9 , ఎస్టి క్యాటగిరికి 2, గౌడ కులాలకు 6 షాపులను కేటాయించడం జరిగిందన్నారు. మిగతా 42 మద్యం దుకాణాలకు ఓపన్ క్యాటగిరి కిందకు వస్తాయన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు మూడు లక్షల రూపాయలు (నాన్ రిపెండబుల్ అమౌంట్) డిడి చలాన్ ద్వారా దరఖాస్తు చేయాలన్నారు. ఈ నెల 26వ తేదీ నుండి అక్టోబర్ 18 వరకు అప్లికేషన్లు స్వీకరించ బడునని తెలిపారు. లాటరీ ద్వారా వచ్చే నెల 23-వ తేదీన జిల్లా కాల్లెక్ట్రేట్ కార్యాలయంలో ఎంపిక చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యా నాయక్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్, డిటిడిఓ కమలాకర్ రెడ్డి, బిసి వెల్ఫేర్ అధికారి మాధవ రెడ్డి, పాల్గొన్నారు.

## పలువురు యువత బిఆర్ఎస్ పార్టీలో చేరిక...



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులైన మణికొండ మున్సిపల్‌లోకి చెందిన పలువురు యువ నాయకులు దీపక్‌సింగ్, మందా నరేష్, ఎర్రోళ్ల నగేష్, షేక్ ఖరీద్, అభి తదితరులు బిఆర్ఎస్ మున్సిపల్ అధ్యక్షులు సీతారాం దూళిపాళ ఆద్వర్యంలో మిగతా 2లో

కొడంగల్‌లో కూల్చిన దర్గాను

## యధా స్థానంలో ఏర్పాటు చేయాలి

- -బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు - మైనార్టీలను కలవడానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే నరేందర్ రెడ్డి - నరేందర్ రెడ్డి అరెస్టు చేసి దోమ పోలీస్ స్టేషన్ కు తరలింపు
- - దోమ లో మహేష్ రెడ్డి, మీర్ మహేమూద్ అలీ, బిఆర్ఎస్ నాయకులు అరెస్టు చేన్గోముల్ పియస్‌కు తరలింపు

3 లో



# దశాలవారీగా గ్రామాలాభివృద్ధి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25)ః గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పించి గ్రామాలాభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. గురువారం చేవెళ్ల మండల పరిధిలోని దేవరంపల్లి గ్రామంలో రూ. 15లక్షలు, నాంచేరిలో రూ. 15 లక్షలు, ఇంద్రారెడ్డి నగర్‌లో రూ. 10 లక్షలు, కిష్టాపూర్‌లో రూ. 15లక్షలు, ఆలూరులో రూ. 60లక్షలు తల్లారంలో రూ. 25లక్షలు, తంగడపల్లిలో రూ. 5లక్షలు, మడికట్టులో రూ. 15లక్షలు, కౌకుంట్లలో రూ. 25లక్షలు, అంతారంలో రూ. 50లక్షలు, బస్తేపూర్‌లో రూ. 10లక్షలు, న్యాలటలో రూ. 25లక్షలు, కమ్మెటలో రూ. 65లక్షలు, గొల్లగూడలో రూ. 35లక్షలతో సీసీ రోడ్లు, స్ట్రీట్ లైట్లకు శంకుస్థాపన పనులు ప్రారంభించారు. పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామాల ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ఉచిత గ్యాస్, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, సన్నబియ్యం తదితర పథకాలు అమలు చేసిందన్నారు. గ్రామాల అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. మండలంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్లు, అండర్ డ్రైనేజీ, వీధి దీపాలు ఉండాలనే ఉద్దేశ్యంతో మండలానికి రూ. 9కోట్ల 90 లక్షలు మంజూరు చేసిందన్నారు. ప్రజా ప్రభుత్వంలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు నిరంతరం జరుగుతాయన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను దశాలవారీగా ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలవుతున్నాయన్నారు. మిగతా 2లో

# దశలవారీగా గ్రామాలాభివృద్ధి : ఎమ్మెల్యే కాలె యాదయ్య



**మొదటిపేజీ తరువాయి...** తల్లారం గ్రామానికి బస్సు వేయించాలని ఎమ్మెల్యేను కోరిన తల్లారం గ్రామస్తులు ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ చైర్మెన్ పట్లోళ్ల కిష్టారెడ్డి, మాజీ జడ్పీటీసీలు సభ్యులు మర్పల్లి మాలతికృష్ణారెడ్డి, కాలె శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులు బండారు ఆగిరెడ్డి, చేవెళ్ల ముడిమ్యాల సహకారం సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మెన్, వైస్ చైర్మెన్ పెంటయ్యగౌడ్, బ్యాగరి రాములు, మున్సిపల్ అధ్యక్షులు బి. శ్రీనివాస్‌గౌడ్, పార్టీ అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, మాజీ సర్పంచులు దావల్‌గారి గోపాల్‌రెడ్డి, విజయనర్సింలు, అనంతరాములుగౌడ్, రాజశేఖర్, రాంరెడ్డి, సురేందర్,నర్సింహులు, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాండు, మాజీ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మెన్ గిరిధర్‌రెడ్డి, సోషల్ మిడియా నియోజకవర్గం కోఆర్డినేటర్ తల్లారం మాణిక్యం, మాజీ ఎంపీటీసీలు గుండాల రాములు, శ్రీశైలం, నరేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తీగ యాదిరెడ్డి, నరేందర్, మల్లేష్, మండల యూత్ అధ్యక్షులు కార్తీకరెడ్డి, నాయకులు వెంకటేశ్‌బాబు, తరుణ్, పాప, ముంగ్రిక శశివర్ధన్‌గౌడ్, మహిపాల్‌రెడ్డి, రవీందర్, రాజు, మహిళలు, నాయకులు తదితరులు ఉన్నారు.

# చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ ఫలాలు అందించాలి





కందుకూరు, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): చిట్ట చివరి వ్యక్తికి సంక్షేమ పథకాలు అందించాలని సూచించిన గొప్ప నాయకుడు దీన్ దయాళ్ పండిట్ జీ అని రంగారెడ్డి జిల్లా బిజెపి మాజీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి అన్నారు. దీన్ దయాల్ జయంతిని పురస్కరించుకొని గురువారం మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో

పార్టీ వ్యవస్థాపకులలో ఒకరు పండిత్ దీన్ కాశ్మీర్లో 370 రద్దు కొరకు తీవ్ర పోరాటం చేసినటువంటి వ్యక్తి పండిత్ దీన్ దయాళ్ జీ అని కొనియాడారు. మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పండిత్ దీన్ కాశ్మీర్లో 370 రద్దు కొరకు తీవ్ర పోరాటం చేసినటువంటి వ్యక్తి పండిత్ జీ పార్టీ వ్యవస్థాపకులు దీన్ దయాళ్ ఒకరని, పార్టీ నాయకులు కార్యకర్తలు ఆయన అడుగుజాడల్లో నడిచి పార్టీ పరిస్థితి కృషి చేయాలని గ్రామ గ్రామాన పార్టీని విస్తరింప చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కిసాన్ మోర్చా నాయకులు పల్లె కృష్ణ గౌడ్, జిల్లా కార్యదర్శి తేరటి లక్ష్మణ్ ముదిరాజ్, జిల్లా నాయకులు సాద మల్లారెడ్డి, జగదీశ్వర్ రెడ్డి, జిట్టా రాజేందర్ రెడ్డి,పున్న భిక్షపతి, మంద పాండు, మండల ప్రధాన కార్యదర్శులు గౌర ప్రభాకర్, చిలుకల రఘునందన్, సోమరాజు వెంకటేష్, బక్క మల్లేష్, ఇంద్రకంటి రవీందర్ గౌడ్, మాసన్న గారి వెంకట్ రెడ్డి, కళ్లెం సుధాకర్ రెడ్డి, కళ్లెం చెన్నారెడ్డి, నారాయణ, కృష్ణ గౌడ్, మహేందర్, యాదగిరి, మైసయ్య, సత్యం గౌడ్,అనంత్, జంగయ్య తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆదర్శంగా తీసుకొని మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా మాజీ అధ్యక్షులు బొక్క నరసింహ రెడ్డి అన్నారు. ప్రధాని మోడీ జన్మదిన వారోత్సవాలలో భాగంగా రాష్ట్ర పార్టీ పిలుపుమేరకు మండల పార్టీ అధ్యక్షులు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన పాల్గొని మాట్లాడుతూ.. మోడీ జన్మదిన వారోత్సవాల్లో సందర్భంగా మండల పరిధిలోని అన్ని గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాల్లో,దేవాలయాలలో గ్రామాలలోని ఇండ్ల మధ్యలో స్వచ్ఛభారత్ నిర్వహించి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇట్టి కార్యక్రమాలలో పాల్గొని నరేంద్ర మోడీకి ఆదర్శంగా నిలవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు పాల్గొన్నారు.

## మహేశ్వరంలో ఘనంగా పండిత దీన్ దయాళ్ జయంతి వేడుకలు

### నివాళులు అర్పించిన బిజెపి శ్రేణులు



మహేశ్వరం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): పండిత దీన్ దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా మహేశ్వరం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. గురువారం సేవా పక్వాడ్ మండల కన్వీనర్ అయిల్ల యాదయ్య గౌడ్ ఆధ్వర్యంలో పండిత దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బిజెపి రంగారెడ్డి జిల్లా సేవా పక్వాడ్ కన్వీనర్ కె. అనంతయ్య గౌడ్ మాట్లాడుతూ... ఏకాత్మతా మానవతా, అంత్యోదయ సిద్ధాంతాలను విరివిగా ప్రచారం చేసిన మహనీయుడు దీన్ దయాల్ ఉపాధ్యాయ అని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను సాధించే దిశగా కార్యకర్తలందరూ కష్టపడి పని చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఆయన జన్మదినం సందర్భంగా కార్యకర్తలందరూ మొక్కలు నాటి నివాళులు అర్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం మండల అధ్యక్షులు తెల్లమల్ల యాదిష్,బీజేపీ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పోతర్ల సుదర్శన్ యాదవ్, మాజీ సర్పంచ్ బుగ్గని శంకర్, బీజేవైఎం మండల అధ్యక్షుడు వనంపల్లి శ్రవణ్, బీజేవైఎం జిల్లా నాయకులు బొర్రా సాయిలు, మాధవ్ గుత్తి రాజు,ప్రకాష్, మంత్రి కర్ణాకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## ఇంజాపూర్‌లో ఘనంగా దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 25) : తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి ఇంజాపూర్ దుర్గనగర్ కాలనీలో దేవీశరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా సాగుతున్నాయి.రోజుకోక అవతారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిస్తున్నారు. మూడోరోజు అన్నపూర్ణ దేవి అవతారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి స్థానికులు భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. భజనలు, కోలాటాలు, బతుకమ్మ ఆటలతో భక్తులు నిత్యం అమ్మవారిని ఆరాధిస్తున్నారు. సృష్టి, స్థితి, లయకు కారణభూతమైన అమ్మవారిని పూజిస్తే బాధలు ఉండవన్నారు నిర్వాహకులు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి, బొక్క గోపాల్ రెడ్డి, నాగ లక్ష్మయ్య, ఎల్. వెంకటరెడ్డి, ఎస్. మోహన్ రెడ్డి, చంద్రశేఖర్, శేఖర్ రెడ్డి, బొక్క వెంకటరెడ్డి, బొక్క కృష్ణారెడ్డి, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.

## పలువురు యువత బి.ఆర్.ఎస్ పార్టీలో చేరిక....

**మొదటిపేజీ తరువాయి...** మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, యువ నాయకులు పట్లోల్ల కార్తికరెడ్డిల సమక్షంలో పార్టీ సభ్యత్వం తీసుకోవడం జరిగింది. అనంతరం యువ నాయకులు దీపక్‌సింగ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సినియర్ నాయకులు కుంబగళ్ల ధన్‌రాజ్, గుట్టమీది నరేందర్, రాజేంద్రనగర్, విజయలక్ష్మీ, భానుచందర్, జై.శ్రీరామ్, గోరుకంటి విఠల్, సుమనలిని, సుమన్, దస్తగిరి, శ్రీశైలం, కందాడ ప్రవీణ్, మోనేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల తరపున ప్రజాప్రతినిధి ఘాటు ప్రశ్నలు



బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):డ్రైనేజీ పొంగి పొర్లు తున్నా.. అధికారులు ఏం చేస్తున్నారు. 25 లక్షల టెండర్ ఎజెండాలో పెట్టి ఎందుకు ఆమోదం చేయడం లేదని ప్రశ్నించారు.గల్ఫర్ మెషిన్‌తో శుభ్రం చేస్తే సమస్య పరిష్కారం అవుతుందా... అన్నారు.ప్రజలు మురుగు నీళ్లలో మునిగిపోతుంటే, అధికారులు మాత్రం మొద్దు నిద్రలో ఉన్నారా.. వెంటనే డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. లేకపోతే ప్రజా ఆగ్రహం అదుపు తప్పుతుందని వైఎస్ఆర్ కాలనీ వాసుల తరపున ఏనుగు రామ్ రెడ్డి హెచ్చరించారు.

## పంటలు ఎండుతున్నాయి, పడిగాపులు ఆగడం లేదు

### యూరియా కోసం రైతుల నిరీక్షణ పై రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా...



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): యూరియా కొరతతో ఒక వైపు వేసిన పంటలు ఎండున్నాయి, మరోవైపు యూరియా కోసం రైతులు పస్తులు ఉండి వేచి చూడాల్సిన దయనీయమైన దుస్థితి నెలకొందని రంగారెడ్డి జిల్లా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు కొంతం మాధవరెడ్డి ప్రభుత్వం పై మండిపడ్డారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ, తహసిల్దార్ కార్యాలయం రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా నిర్వహించి, తహసీల్దార్ అయ్యప్పకు, ఎంపీడీఓ రాధారాణి కి మెమో రండం ఇచ్చారు. ఈ సందర్భంగా మాధవరెడ్డి మాట్లాడుతూ... గత నెల రోజులుగా యూరియా కోసం రైతులు తీవ్ర ఇబ్బందులకు గురి అవుతుంటే ప్రభుత్వం, సంబంధిత అధికారులు యూరియా కొరత పై స్పందించకపోవడం బాధాకరమన్నారు. అందరి కడుపు నింపే రైతు పస్తులుండి మరీ యూరియా కోసం వేచి చూడాల్సిన దయనీయ పరిస్థితి నేడు నెలకొందని ఆవేదన వ్యక్తం చేశారు. పంటలు ఎండి పాడైపోయాక యూరియా ఇస్తే లాభమేంటని, ఇకనైనా ప్రభుత్వం, సంబంధిత అధికారులు స్పందించి యూరియా కొరత తీర్చి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా రైతు సంఘం ఉపాధ్యక్షుడు చల్ల నారాయణ రెడ్డి,నాయకులు జగన్మోహన్ రెడ్డి, కే శ్రీకాంత్,వి విజయ, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు యం డీ అలిముద్దీన్,జిల్లా కార్యవర్గ సభ్యులు పోచమని నీలమ్మ, ఆర్ అందాలు,కే యాదగిరి,ఎల్ అనంతరెడ్డి, పి యాదయ్య,ఇబ్రహీంపట్నం సిపిఐ మండల కార్యదర్శి కావాలి సురేష్, ఎన్ పద్మ, సత్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఏబీవీపీ శంషాబాద్ జిల్లా కన్వీనర్‌గా దారా పవన్ కళ్యాణ్



శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) : అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఏబీవీపీ మంచిర్యాలలో జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశాలలో శంషాబాద్ జిల్లా కన్వీనర్ గా దారా పవన్ కళ్యాణ్ ని రాష్ట్ర అధ్యక్షులు ఎన్ జానారెడ్డి ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఏబీవీపీ రాష్ట్ర శాఖకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలుపుతున్నానని రాబోయే రోజుల లో బాధ్యత అప్పగించినందుకు నిరంతరం విద్యార్థులకు అందుబాటులో ఉంటూ సమస్యల పై పోరాడుతానని విద్యారంగానికి ఆపద వస్తే ఊరుకునేది లేదని అలుపెరుగని పోరాటం చేయడానికి కూడా సిద్ధంగా ఉంటామని తెలిపారు. రాష్ట్రంలో విద్యార్థులకు తీరని లోటు జరుగుతుందని దీనిపైన ఉద్యమాల రూపకల్పన చేస్తున్నామని రాబోయే రోజులలో పెద్ద ఉద్యమాలలో ముందుంటానని తెలిపారు.

# కొడంగల్‌లో కూల్చిన దర్గాను యధా స్థానంలో ఏర్పాటు చేయాలి



దోమ పోలీస్ స్టేషన్‌లో నరేందర్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.



చన్ గోముల్ పోలీస్ స్టేషన్‌లో మాజీ ఎమ్మెల్యే, జడ్పీ కో ఆప్షన్ సభ్యులు మీర్ మహిముద్ అలి.

**పరిగి, మేజర్ న్యూస్, సెప్టెంబర్ 25 :** కోడంగల్ పట్టణంలోని కోస్గి రోడ్డు విస్తరణ పనుల్లో భాగంగా దర్గా, స్మశాన వాటికలను తొలగించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం తొందరపాటు చర్యగా పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. గురువారం కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి అలాగే మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇబ్రహీం ఇసాక్ కొడంగల్ మైనారిటీ నాయకులను కలవడానికి వెళ్లిన నేపథ్యంలో కొడంగల్ పోలీసులు వారిని అరెస్ట్ చేసి మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి దోమ పోలీస్ స్టేషన్‌కు మాజీ మైనారిటీ కార్పొరేషన్ చైర్మన్ ఇబ్రహీం ఇసాక్ పరిగి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ సమాచారం అందిని వెంటనే పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి తోపాటు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ, ప్రవీణ్ కుమార్ రెడ్డి, సురేందర్ మాజీ కౌన్సిలర్ మీర్ తాహెర్ అలీ తోపాటు బిఆర్ఎస్ నాయకులు దోమ పోలీస్ స్టేషన్ కు బయలుదేరి పట్నం నరేందర్‌ని కలిసారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మైనారిటీలకు ద్రోహం చేస్తూ ఇప్పుడు దౌర్జన్యానికి దిగిందని, ఈ ప్రభుత్వంలో ప్రజలు అన్ని వర్గాల ప్రజలు అన్ని విధాలుగా బాధలు ఎదుర్కొంటున్నారని, అన్నారు. లగచర్ల లో గిరిజనులపై కక్ష పెట్టుకొని సీయం రేవంత్ రెడ్డి వారిని జైలుకి పంపించాడని గుర్తు చేశారు. అదేవిధంగా బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మీర్ మహేమూద్ అలీ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న అభివృద్ధికి మైనార్టీలు వ్యతిరేకం కాదని దర్గాతో పాటు స్మశానవాటికలను తొలగించడం సరైంది కాదన్నారు, తొలగించిన దర్గాను, యధా స్థానంలో ఉండే విధంగా చూడాలన్నారు, ఇప్పటికైనా అధికారులు, ప్రభుత్వం ఆలోచించి యధా స్థానంలో దర్గాను, ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్న ఒక్క ముస్లిం మంత్రి నియమించపోవడం శోచనీయం అని, అది డిల్లీలో అధికారంలో వున్న పెద్దలకు సంతోష పెట్టడానికే అని అన్నారు. కొడంగల్ తన స్వంత నియోజకవర్గంలో రోడ్డు విస్తారణ సాకుతో దాదాపు 500 సంవత్సరా మూడు ముస్లిం స్మశాన వాటికలను అలాగే రెండు మెహేబూబ్ సుభాని దర్గలను ముఖ్యమంత్రి ఆదేశంతో అర్ధరాత్రి రెండు గంటల సమయంలో కూల్చడంతో ముస్లింల మనోభావాలను దెబ్బతీశారని, దీనిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని మైనార్టీ నాయకులు మీర్ మహేమూద్ అలీ అన్నారు, అనంతరం సీయం రేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలతో ధర్నా నిర్వహించడంతో దోమ పోలీసులు పరిగి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసి చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతి వర్గం వారు ఇబ్బందులు ఎదుర్కొంటన్నారని అక్రమ అరెస్టులతో భయపడదు లేదని హక్కులను కాపాడుకునే వరకు ప్రభుత్వం పై పోరాటం సాగుతుందని మైనార్టీల నాయకులు తెలిపారు.

# సన్న, చిన్నకారు రైతుల భూములు రోడ్డు పాలు...

మొదటిపేజీ తరువాయి...



త్వరలోనే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి పాత అలైన్మెంట్ ప్రకారం రోడ్డు నిర్మించాలని లెటర్ ఇస్తానని తెలిపారు.రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట రెడ్డి, కేంద్ర మంత్రి నితిన్ గడ్కరిలతోచర్చించి బాధితులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి పేరుతో రేవంత్ సర్కార్ జిల్లాకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. పట్టుమని పది ఎకరాలు లేని రైతుల భూములలో రీజినల్ రింగ్ రోడ్ వేయటం ఏంటని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ ప్రాంతంలో పండించిన పంటలతో హైదరాబాద్ ప్రజలకు తిండి పెట్టే రైతన్న పొట్ట కొట్టడం బాధాకరమన్నారు.బడా బాబులు,నవాబులు, వెంచర్ల నుండి ఒక్క సెంటు భూమి కూడా ఎందుకు పోలేదు ఈ ప్రాంత నాయకులు చెప్పాలని డిమాండ్ చేశారు.భూమిని నమ్ముకున్న రైతన్నను నట్టేట ముంచిన రేవంత్ సర్కారుకు తగిన గుణపాఠం చెబుతామన్నారు.రైతు వ్యతిరేక ప్రభుత్వానికి రోజులు దగ్గర పడ్డాయని అన్నారు. రీజినల్ రింగ్ రోడ్‌లో భూములు కోల్పోయిన రైతులకు అండగా ఉంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో బీసీ కమిషన్ మాజీ సభ్యులు శుభప్రద పటేల్,బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు మారుతి కిరణ్,మాజీ ఎంపీపీ మల్లేశం,మాజీ సర్పంచులు పెంటయ్య, శ్రీనివాస్, గోవర్ధన్ రెడ్డి,బిజెపి సీనియర్ నాయకులు శరత్ కుమార్ రెడ్డి,నాయకులు నరసింహారెడ్డి, మల్లేష్ పటేల్, రాఘవేందర్,అనిల్,వడ్ల నందు,రాకంచెర్ల ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ, బిక్కయనాయక్, లక్కం సత్యనారాయణ,రామ్ గోపాల్,సిపిఐ, సిపిఎం నాయకులు, వెంకటయ్య, మహిపాల్, సాయి రెడ్డి, సాయన్న వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతను పెంపొందించడం, అసాంఘిక శక్తులను నియంత్రించడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం...

- వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ ఎన్.శ్రీనివాస్ రెడ్డి
- రాజీవ్ గృహకల్పలో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** ప్రజల భద్రతను పెంపొందించడం, అసాంఘిక శక్తులను నియంత్రించడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వికారాబాద్ డిఎస్పి ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.వికారాబాద్ సబ్ డివిజన్ డి.ఎస్.పి ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం నిర్వహించారు.ఈ ఆపరేషన్‌లో 1 డి.ఎస్.పి, 2 సిఐలు, 9మంది ఎస్సైలు, 6 గురు ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుల్ లు మరియు 45 మంది కానిస్టేబుల్స్ సహా మొత్తం 63 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఉన్న అనుమానాస్పద వ్యక్తులు మరియు వారి ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని మరియు సరిఅయిన పత్రాలు లేని వాహనాలను పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలలో భాగంగా, సరైన పత్రాలు లేని మరియు పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్‌లు కలిగిన 41 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, మరియు 1 నాలుగు చక్రాల వాహనంతో సహా మొత్తం 44 వాహనాలను అదుపులోకి తీసుకొని సిజ్ చేయడం జరిగింది. అనంతరం డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, అలాగే





ఈ-చలాన్‌ల సత్వర పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నిర్మూలించడానికి, మరియు అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రజల భద్రతకు మరియు శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని, కాలనీ వాసులు భయం లేకుండా జీవించాలని,ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, కొత్తవారు కనిపిస్తున్నా, లేదా ఏదైనా అనుమానాస్పద వస్తువులు గమనించినా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించడం సాధ్యమవుతుందని,యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం చదువుపై మరియు ఉపాధిపై దృష్టి పెట్టాలని,ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలని, సైబర్ ఫ్రాడ్స్ జరిగితే వెంటనే 1930 నెంబర్ కు కాల్ చేయాలనీ ఆయన సూచించారు.ప్రజలు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని, కావున ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు భీమ్ కుమార్, రఘు రాములు,ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు కాదు 6 గ్యారంటీలను అమలు చేయండి..

మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి



**పూడూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని కొడంగల్ (దుద్యాల)లో అరెస్టు చేసి చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.కొడంగల్ పట్టణంలో ముస్లింల దర్గా తొలగింపుకు వ్యతిరేకంగా నిర్వహించిన ర్యాలీకి బిఆర్ఎస్ నాయకుల,మాజీ ఎమ్మెల్యే మద్దతుగా వెళ్తే అక్రమ అరెస్టులు చేయడమేంటని ప్రశ్నించారు. దీంతో కొడంగల్‌లో ఉద్రిక్త వాతావరణం ఏర్పడుతుందని పోలీసులు ముందస్తుగా బిఆర్ఎస్ నేతలను హౌస్ అరెస్ట్ చేశారు.పట్నం నరేందర్ రెడ్డిని దుద్యాల గేట్ సమీపంలో అదుపులోకి తీసుకొని మొదటగా దోమ పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అక్కడ బిఆర్ఎస్ నాయకులు ఆందోళన తెలపడంతో ఉద్రిక్తత వాతావరణం ఏర్పడడంతో వారిని చెన్గోముల్ పోలీస్ స్టేషన్ కు తరలించారు.పరిగి మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి చెన్గోముల్ పిఎస్ కు చేరుకొని పట్నం నరేందర్ రెడ్డి పరామర్శించి అండగా నిలిచారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందని ఆరోపించారు. శాంతియుతంగా ప్రభుత్వాన్ని ప్రశ్నించే నాయకులను అక్రమ అరెస్టులు చేయడం సిగ్గుసెటు అన్నారు.మైనారిటీల హక్కుల రక్షణ కరువైందన్నారు. బిఆర్ఎస్ నాయకులకు అండగా ఉంటామని తెలిపారు.అక్రమ అరెస్టులు కాదు 6 గ్యారంటీలు అమలు చేయాలని ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మల్లేశం, మాజీ ఏఎంసీ చైర్మన్ అజరుద్దీన్, బిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు రాయిస్ అహ్మద్ ఖాన్ ఖాన్, నాయకులు మాజీ సర్పంచ్ వినోద్ గౌడ్, మాజీ ఎంపిటిసి ఆదిల్, దయాగౌడ్ ,జాయద్ ,లక్కం సత్యనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.

# సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగించాలి : ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) పండుగల ఆవశ్యకత,సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ భావితరాలకు అందించే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి చెప్పారు. దసరా వేడుకలను పురస్కరించుకొని స్థానిక నూతన ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జమ్మి, రావణాసుర దహన ఏర్పాట్లను పూర్తి చేయాలని ఎమ్మెల్యే మున్సిపల్ కమిషనర్ శంకర్ కు సూచించారు. గురువారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో సీఐ జానకిరామ్ రెడ్డి అధ్యక్షతన అఖిలపక్ష నాయకులతో శాంతి సమావేశం ఏర్పాటు చేశారు సమావేశానికి వివిధ పార్టీల నాయకులు, ప్రముఖులు హాజరైన సమావేశానికి ఎమ్మెల్యే పాల్గొని మాట్లాడుతూ దసరా పండుగ వేడుకలను ప్రజలు శాంతియుత వాతావరణం జరుపుకోవాలని సూచించారు. సంస్కృతి సాంప్రదాయాలను కొనసాగిస్తూ భావితరాలకు అందించాలని ఆయన కోరారు. దసరా వేడుకలను పురస్కరించుకొని మునిసిపాలిటీలోని అన్ని వార్డులలో లైట్లను ఏర్పాటు చేయడంతో పాటు అంతర్గత రోడ్లను శుభ్రపరచాలని మున్సిపల్ కమిషనర్ శంకర్ ను ఆదేశించారు. అన్ని పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసుకొని కమిటీ ఆధ్వర్యంలో పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహ, టిపిసిసి సభ్యుడు శ్రీనివాస్ గౌడ్, మార్కెట్ వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశాలు, ఎంపీడీవో కుసుమ మాధురి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఎస్సై వెంకటేష్,దుర్గయ్య, మంగ్లీ రాములు, మానయ్య, శ్రీకాంత్, నరసింహ, కృష్ణ యాదవ్, కాలే మల్లయ్య, లక్ష్మణ్, చెన్నకేశవులు, హలీం, వివిధ రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో మానసిక ఉల్లాసం : ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి



కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): క్రీడలతో మానసిక ఉల్లాసం వస్తుందని మహాబూబ్‌నగర్ ఎమ్మెల్సీ నాగర్‌కుంట నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో జైబీమ్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఎమ్మెల్సీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో శరీర దారుఢ్యం పెరుగుతుందని, గ్రామీణ ప్రాంతాల్లో క్రీడపోటీలకు సంబంధించి టోర్నమెంట్లు నిర్వహించడం వల్ల ప్రతిభ కలిగిన క్రీడా కారులు వెలుగులోకి వస్తారని అన్నారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, పిఏసిఎస్ డైరెక్టర్ జి జగదీశ్వర్ గౌడ్, నాయకులు రవీందర్‌రెడ్డి, ఆకుల మాణయ్య, బోయ శంకర్, రాంచంద్రయ్య, నర్సింలు, సున్నాల శ్రీనివాస్, షుకూర్, అలీం, దుర్గని శ్రీను, రషీద్, లింగం, దిలీప్, విజయ్‌కుమార్, నర్సింలు, చిట్యాల రవీందర్, బి మాణయ్య, బొయ ప్రశాంత్, ప్రవీణ్, ఇంద్రసేనారెడ్డి, చింటూ, లతీఫ్, శ్రీనివాస్‌రెడ్డి, కబీర్ కృష్ణ, సోమాల సంజీవ, కిట్టు, వాసూరి తదితరులు పాల్గొన్నారు.

# విజయ డైరీ మిల్క్ పార్లర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్





కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): కొందుర్గు మండల కేంద్రంలో గురువారం విజయ డైరీ మిల్క్ పార్లర్‌ను షాద్‌నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటి చైర్మెన్ వీర్లపల్లి శంకర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూ వినియోగదారులకు నాణ్యమైన పదార్థాలను అందజేసి, మంచి పేరు తెచ్చుకోవాలని నిర్వహకులకు సూచించారు. కార్యక్రమంలో విజయ డైరీ సోసైటీ చైర్మెన్ అమిత్‌రెడ్డి, షాద్‌నగర్ విజయ డైరీ డిప్యూటీ డైరెక్టర్ మోహనమురళీ, మేనేజర్లు ప్రణేష్, సురేష్, నిర్వాహకులు మల్లేష్, నాయకులు శ్యాంసుందర్ రెడ్డి, పిఏసిఎస్ చైర్మెన్ సి దామోదర్‌రెడ్డి, కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, మాజీ ఎంపిటీసీ సభ్యులు కావలి యాదయ్య, కె రాములు గౌడ్, సి కృష్ణయ్య, రాయికంటి రామస్వామి, సి మల్లయ్య, జి ప్రవీణ్, నర్సింహ్మారెడ్డి, బి మాణయ్య, అశోక్, వేణుగోపాల్, బి యాదయ్య, నర్సింలు, వజ్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛత హి సేవ కార్యక్రమాన్ని చేపట్టిన బి జె ఎం సి అధికారులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ శరత్ చంద్ర ఆదేశాల మేరకు గురువారంస్వచ్ఛత హి సేవ-2025 కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా కార్పొరేషన్ పరిధిలోని సన్ సిటీ ప్రాంతంలో ఎక్ దిన్ ఎక్ ఘంటా ఎక్ సాత్ అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా శానిటేషన్ సిబ్బంది అంశానిటేషన్ బహిరంగ ప్రదేశాలలో చెత్తాచెదారాలను శుభ్రం చేస్తూ బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేయకుండా ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, శానిటరిజవాన్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పండిత్ దీన్ దయాల్ జన్మదినం సందర్భంగా నివాళులర్పించిన నార్సింగి బీజేపీ నాయకులు



గండిపేట్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) జనసంఘ్ పూర్వ అధ్యక్షుడు భారతీయ జనతా పార్టీ సిద్ధంతల నిర్మాణ కర్త పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జన్మదినము సందర్భంగా నార్సింగి చౌరస్తా లో బీజేపీ అధ్యక్షుడు మెండే నాగేష్ ఆధ్వర్యంలో దీన్ దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన దేశానికి చేసిన సేవలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో దుద్దాల లక్ష్మినారాయణ , చిక్కిరి బిక్షపతి, ఏ జైపాల్ రెడ్డి , జి.శివరాజ్ , బ్రాహ్మచారి , చెన్నయ్య , కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పండిత్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః సేవా పక్షోత్సవాలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని బిజెపి పార్టీ కార్యాలయంలోని నాయకులు ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి. అంజన్‌కుమార్ మాట్లాడుతూ పండిత్ దీన్‌దయాల్ సంకల్పంతో ఆయన ఆశయాలను సాధిస్తామని ప్రతి ఒక్కరు ఒక మొక్కను నాటాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు బి.రవికాంత్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్స్ వందన నగేష్, శ్రీకాంత్‌స్వామి, మాజీ కో అప్షన్ మెంబర్ జె. సిద్ధప్ప, జై.లక్ష్మి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు సిహెచ్. ఇందిరా, సెక్రటరీ సంగీత, మణికొండ మున్సిపల్ బిజెపి ప్రధాన కార్యదర్శి జి. వినోద్, ప్రధాన కార్యదర్శి కె. శివరాంరెడ్డి, అధ్యక్షులు వెంక టాచారి, సెక్రటరి ఆనందరావు, కోశాధికారి వై. యాదయ్య, జ్ఞానేశ్వర్, బీమ్‌రెడ్డి, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## మణికొండలో స్వచ్ఛతహి సేవా 2025....



మణికొండ, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)ః స్వచ్ఛతహిసేవా 2025 ప్రచారంలో భాగంగా మున్సిపల్‌లోని ఎం.జి. పార్కులో మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్ పాల్గొని పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాకర్లు పార్కులోని సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కాంగ్రెస్ అధ్యక్షులు జితేందర్ మెరుగు, ఆల్ కాలనీస్ అధ్యక్షులు వంశీ, రవిందర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వయోవృద్ధులకు పోలీసుల భరోసా




జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):వయోవృద్ధుల సమస్యల పరిష్కారానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు పర్యవేక్షణలో కమిషనరేట్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో ఒంటరిగా ఉంటున్న వయోవృద్ధుల సంక్షేమానికి పోలీసులు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ ఎస్ రాఘవేందర్ రెడ్డి గురువారం స్టేషన్ పరిధిలో ఉన్న దేవేందర్ నగర్ కాలనీ, రంగనాయకుల కాలనీలో ఒంటరిగా ఉంటున్న వయోవృద్ధులను గుర్తించి, వారి ఇళ్ల వద్దకే ఎస్సై దయాకర్ రెడ్డితో కలిసి స్వయంగా వెళ్లి వారి యోగ క్షేమాలను అడిగి తెలుసుకున్నారు. వారి ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి, ఆహార పదార్థాలతో కూడిన కిట్లను అందజేసి భరోసా కల్పించారు. ఒంటరిగా జీవనం సాగిస్తున్న వృద్ధుల భద్రతను పెంపొందించడానికి, వారి సంక్షేమానికి పోలీస్ వ్యవస్థ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పహాడీ షరీఫ్ పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ప్రజల భద్రతను పెంపొందించడం, అసాంఘిక శక్తులను నియంత్రించడమే

# కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశం...

● వికారాబాద్ సబ్ డివిజన్ డీఎస్పీ ఎన్.శ్రీనివాస్ రెడ్డి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** ప్రజల భద్రతను పెంపొందించడం, అసాంఘిక శక్తులను నియంత్రించడమే కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని వికారాబాద్ డిఎస్పి ఎన్.శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. వికారాబాద్ సబ్ డివిజన్ డి.ఎస్.పి ఎన్.శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రాజీవ్ గృహకల్ప కాలనీలో సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో కలిసి "కమ్యూనిటీ కాంటాక్ట్" కార్యక్రమం నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో 1 డి.ఎస్.పి, 2 సిఐలు, 9మంది ఎస్సైలు, 6 గురు ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుల్ లు మరియు 45 మంది కానిస్టేబుల్స్ సహా మొత్తం 63 మంది పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమం ద్వారా కాలనీలో ఉన్న అనుమానాస్పద వ్యక్తులు మరియు వారి ఇండ్లలో తనిఖీలు నిర్వహించారు. నెంబర్ ప్లేట్ లేని మరియు సరిఅయిన పత్రాలు లేని వాహనాలను పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీలలో భాగంగా, సరైన పత్రాలు లేని మరియు పెండింగ్‌లో ఉన్న ట్రాఫిక్ చలాన్‌లు కలిగిన 41 ద్విచక్ర వాహనాలు, 2 ఆటోలు, మరియు 1 నాలుగు చక్రాల వాహనంతో సహా మొత్తం 44 వాహనాలను అదుపులోకి తీసుకొని సిజ్ చేయడం జరిగింది. అనంతరం డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి స్థానిక ప్రజలతో ముఖాముఖి మాట్లాడి, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచాల్సిన ఆవశ్యకత, రోడ్డు ప్రమాదాల నివారణ, వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించడం యొక్క ప్రాముఖ్యత, అలాగే ఈ-చలాన్‌ల సత్వర పరిష్కారం, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి అంశాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా, చట్ట వ్యతిరేకమైన కార్యకలాపాలను నిర్మూలించడానికి, మరియు అక్రమ రవాణాను అరికట్టడానికి ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు, ప్రజల భద్రతకు మరియు శాంతిభద్రతలకు కట్టుబడి ఉన్నామని, కాలనీ వాసులు భయం లేకుండా జీవించాలని, ఎవరైనా వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతున్నా, కొత్తవారు కనిపిస్తున్నా...

లేదా ఏదైనా అనుమానాస్పద వస్తువులు గమనించినా వెంటనే స్థానిక పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని, ప్రజల సహకారంతోనే నేరాలను నియంత్రించడం సాధ్యమవుతుందని, యువత చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని, మంచి భవిష్యత్తు కోసం చదువుపై మరియు ఉపాధిపై దృష్టి పెట్టాలని, ప్రజలు తమ ఇంటి చుట్టుపక్కల జరుగుతున్న సంఘటనల పట్ల అప్రమత్తంగా ఉండాలని, సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రాధాన్యత ఇవ్వాలని, సైబర్ నేరాల గురించి ప్రతి ఒక్కరు అవగాహనా కల్గి ఉండాలని, సైబర్ ఫ్రాడ్స్ జరిగితే వెంటనే 1930 నెంబర్‌కు కాల్ చేయాలనీ ఆయన సూచించారు. ప్రజలు సురక్షితంగా ఉండాలనే లక్ష్యంతోనే ఈ కమ్యూనిటీ కాంటాక్ట్ కార్యక్రమాలు తరచుగా నిర్వహిస్తామని, కావున ప్రజలు ఇట్టి కార్యక్రమానికి పోలీస్ అధికారులకు పూర్తిగా సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు, ఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# మేడ్చల్ కలెక్టరేట్‌లో ఘనంగా అట్ల బతుకమ్మ సంబరాలు..

● మహిళల ఉత్సాహం, ఆటపాటలతో ప్రాంగణం సందడిగా



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్(సెప్టెంబర్, 25):
ప్రతిరోజూ తీరొక్క పువ్వులతో బతుకమ్మను పేర్చి, రోజుకు ఒక తీరు నైవేద్యములు సమర్పించడం మహిళల మానసిక ఆరోగ్యానికి ఎంతో అవసరమని జిల్లా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా అన్నారు. బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా గురువారం ఐదవ రోజు అట్ల బతుకమ్మ సందర్భంగా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ ప్రాంగణంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించబడ్డాయి. డిఆర్డిఓ, విద్యాశాఖ, సిపిఓ, మెప్మా, డిటిడిఓ, జిల్లా బిసి, ఎస్సీ, మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఈ వేడుకలు ఉత్సాహభరితంగా జరిగాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా, డిఆర్ఓ హరిప్రియతో కలిసి బతుకమ్మ ఆడారు.

అధిక సంఖ్యలో మహిళలు పాల్గొని పాటలు, నృత్యాలతో ప్రాంగణం సందడిగా మారింది. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ సాంబశివరావు, డిఈఓ విజయకుమారి, సిపిఓ శేఖర్, జిల్లా బిసి వెల్ఫేర్ అధికారి ఝాన్సీరాణి, ఎస్సీ వెల్ఫేర్ అధికారి వినోద్‌కుమార్, మైనారిటీ అధికారి కాంతమ్మ, ఉపాధి కల్పన అధికారి రాధిక తదితరులు పాల్గొన్నారు.



# డబిల్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద పెను ప్రమాదం

● కారు అదుపు తప్పి డివైడర్‌పైకి.. ● ప్రయాణికులు
● స్వల్ప గాయాలతో బయటపడి ఊపిరిపీల్చుకున్న ఘటన



**మేడ్చల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 25):**
జాతీయ రహదారి-44పై ప్రమాదాలు నిత్యకృత్యాలుగా మారుతున్నాయి. వాహనదారులు అతివేగం, నిర్లక్ష్యంతో ప్రయాణించడం వల్ల తరచూ ప్రాణాపాయ పరిస్థితులు ఎదురవుతున్నాయి. ఎల్లంపేట మున్సిపాలిటీ పరిధిలోని డబిల్‌పూర్ ఎక్స్‌రోడ్డు వద్ద గురువారం రోజు జరిగిన ఘటన ఈ విషయాన్ని మరోసారి రుజువు చేసింది. మేడ్చల్ నుండి తూప్రాన్ వైపు వెళ్తున్న కొత్తగా కొనుగోలు చేసిన కారు, ఓ లారీని అతివేగంగా ఓవర్టేక్ చేసే ప్రయత్నంలో అదుపుతప్పింది. క్షణాల్లోనే వాహనం డివైడర్‌పైకి ఎగబాకింది.

కారులో ప్రయాణిస్తున్న వారు అదృష్టవశాత్తూ పెద్ద ప్రమాదం తప్పించుకుని స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఘటనను గమనించిన ప్రయాణికులు వెంటనే సహాయానికి ముందుకు వచ్చి గాయపడిన వారిని కారులోంచి బయటకు తీసి సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. ప్రాణాపాయం తప్పిన ఈ ఘటన రోడ్డు భద్రతపై మరలా ప్రశ్నలు లేవనెత్తింది. అతివేగం, నిర్లక్ష్యం ప్రాణాలను బలి తీసుకుంటుందని స్థానికులు హెచ్చరిస్తున్నారు.

## పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి

లో పాల్గొన్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప



**పండిట్ దీన్ దయాల్ చిత్రపటానికి నివాళ్ళు అర్పిస్తున్న ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప.**

**పరిగి. మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)** పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా, భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు రాజ్యసభ సభ్యులు కె.లక్ష్మణ్‌తో కలిసి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప పాల్గొన్ని నివాళ్ళు అర్పించారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డా.వెన్న ఈశ్వరప్ప పండిట్ జీ ఆశయాలైన అంత్యోదయ సిద్ధాంతాన్ని, వారి నిస్వార్థ సేవను స్మరించుకొని, ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

## దుర్గామాత అమ్మవారిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి....



**దుర్గామాతను దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే మహేష్ రెడ్డి.**

**పరిగి. మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 25).** పరిగి మండలం రంగంపల్లి గ్రామంలో శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా భీష్మసేన యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ప్రతిష్టించిన దుర్గామాత అమ్మవారి పూజ మాజీ సర్పంచ్ లక్ష్మీదేవి కుమారుడు నిర్వహించిన పూజ కార్యక్రమంలో స్థానిక నాయకులతో కలిసి దర్శించుకున్న పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి. ఈ సందర్భంగా దుర్గామాత ఆశీస్సులు అందరిపై ఉండాలని, పరిగి నియోజకవర్గ ప్రజలందరూ సుభిక్షంగా, ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో ఉండాలని కోరుకున్నారు.

## అన్నపూర్ణ అలంకరణలో అమ్మవారి దర్శనం



ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): పోచారం మున్సిపల్ పరిధిలోని అన్నోజిగూడ గాయత్రి ఆలయంలో గురువారం శరన్నవరాత్రి ఉత్సవాల నాలుగో రోజు అమ్మవారు అన్నపూర్ణ దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజలు, నవచండీ యాగం నిర్వహించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు.

భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకుని, యాగం, అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, నాబోతు సిద్దిరాములు గుప్తా, వెంకటరావు, మోహన్‌రావు, పానుగంటి నర్సింహారావు, బిక్షపతి, వేణుగోపాల్ శర్మ, రాంమూర్తి, కార్తీక్ పంతులు, కౌశిక్ పంతులు, వినీల్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శుక్రవారం
26 సెప్టెంబర్ 2025

# అల్యూమినియం వైర్ల దొంగతనం కేసును ఛేదించిన కడ్తాల్ పోలీసులు

**▶▶ ముగ్గురు నిందితుల అరెస్ట్, రూ. 40వేల నగదు, ఒక కారు, రెండు సెల్‌ఫోన్లతో పాటు ఇతర వస్తువుల స్వాధీనం**

**▶▶ దొంగతనం కేసు వివరాలు వెల్లడించిన కడ్తాల్ సి.ఐ గంగాధర్**





కడ్తాల్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): వెంచర్లలో కరెంట్ స్థంభాలకు ఉన్న అల్యూమినియం విద్యుత్ వైర్ల దొంగతనంకు పాల్పడుతున్న ముగ్గురు దొంగలను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కడ్తాల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ గంగాధర్ తెలిపారు. ఆయన వెల్లడించిన వివరాల ప్రకారం కడ్తాల్ మండలం కర్కల్‌పహాడ్ నైపుణ్య వెంచర్‌లో, టోల్‌ప్లాజా సమీపంలోని మో వెంచర్‌తో పాటు ఆమనగల్లు మండలం చెన్నంపల్లి సమీపంలోని వెంచర్‌లో కరెంట్ స్థంభాలకు అమర్చబడి ఉన్న అల్యూమినియం విద్యుత్ వైర్లను గుర్తుతెలియని దొంగలు కట్‌చేసుకొని అపహరించినట్లు ఆయా వెంచర్ల ఫిర్యాదు మేరకు కేసులు నమోదుచేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు అల్యూమినియం వైర్ల దొంగతనానికి పాల్పడుతున్న దొంగలలో ముగ్గురిని అరెస్ట్ చేసి వారి నుండి ఒక కారు, 40వేల రూపాయల నగదుతో పాటు మూడు కట్టర్లు, ఒక స్క్రూ డ్రైవర్, కటింగ్ ప్లేయర్, రెండు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నట్లు సి.ఐ వెల్లడించారు. నిందితుల్లో ఉత్తర్‌ప్రదేశ్‌కు చెంది ప్రస్తుతం జీడిమెట్ల షాపూర్‌నగర్‌లో నివాసం ఉంటున్న సత్యం చౌబే, ఉత్తర్‌ప్రదేశ్‌కు చెంది జీడిమెట్ల సుభాష్‌నగర్‌లో నివాసం ఉంటున్న ధీరజ్‌కుమార్, ఒడిస్సా రాష్ట్రంకు చెంది జీడిమెట్ల షాపూర్‌నగర్‌లో నివాసం ఉంటున్న జనరోహన్‌తో పాటు బీహార్‌కు చెంది జీడిమెట్లలో నివాసం ఉంటున్న షామ్‌బాబులు ఒక గ్రూపుగా ఏర్పడి ఎలాగైనా సులభంగా డబ్బులు సంపాదించాలని రాత్రిపూట కడ్తాల్, ఆమనగల్లు, కందుకూరు పోలీస్‌స్టేషన్ల పరిధిలోని వెంచర్లలో 10 నుండి 15 కరెంట్ స్థంభాలకు అమర్చబడి వున్న అల్యూమినియం వైర్లను దొంగిలించి చిన్న చిన్న ముక్కలుగా కట్‌చేసి హైద్రాబాద్‌లో విక్రయించినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైనట్లు సి.ఐ వివరించారు. దొంగిలించిన వైర్లను కిలో 180 రూపాయల చొప్పున పాత ఇనుప సామాను దుకాణాలకు విక్రయించి సొమ్ము చేసుకున్నట్లు సి.ఐ తెలిపారు. నలుగురు నిందితుల్లో ముగ్గురిని అరెస్ట్ చేయగా పరారీలో వున్న ధీరజ్‌కుమార్‌ను తొందరలోనే అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. అల్యూమినియం వూర్ల దొంగతనం కేసు చాకచక్యంతో వ్యవహరించి ఛేదించిన ఎస్.ఐలు, కానిస్టేబుళ్ళు వరప్రసాద్, చంద్రశేఖర్, రాజశేఖర్, రామకోటిలను ఈ సందర్భంగా సి.ఐ గంగాధర్ అభినందించారు. దొంగతనం కేసును ఛేదించిన పోలీసులకు తగిన రివార్డు అందించేందుకు ఉన్నతాధికారులను నివేదిస్తానని ఆయన వివరించారు. ఈ మేరకు పట్టుబడ్డ నిందితులను రిమాండ్‌కు తరలించినట్లు సి.ఐ గంగాధర్ తెలిపారు.

# పెన్షన్ల పెంపుకై ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ధర్నా



నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25):రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు దివ్యాంగులు, వృద్ధులు, వితంతువులు, గీతా, బీడి కార్మికులకు ఇచ్చిన హామి మేరకు పెన్షన్లను పెంచాలని డిమాండ్ చేస్తూ గురువారం నందిగామ మండలం మామిడిపల్లి, అప్పారెడ్డిగూడ గ్రామ పంచాయతీల ముందు ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షులు జాంగారి రమేష్ మాదిగ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ నందిగామ మండల ఇన్‌చార్జ్ చెన్నగళ్ళ శ్రావణ్‌కుమార్ మాదిగ హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం వృద్ధులు,వితంతువులు, దివ్యాంగులు, గీతా, బీడి కార్మికులకు ఎన్నికల మేనిఫెస్టో లో ఇచ్చిన హామి ప్రకారం దివ్యాంగులకు 3వేల నుండి పెన్షన్ 6వేల రూపాయలకు ఇతర ఆసరా పెన్షన్లు 2వేల నుండి 4వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కొత్త పెన్షన్ కొరకు దరకాస్తు చేసుకున్నవారందరికి కొత్త పెన్షన్లు మంజూరుచేయాలని కోరారు. పెన్షన్ల పెంపుకు ఈనెల 26న హైద్రాబాద్‌లో ఆందోళన చేపడుతున్నట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు కర్మూరి సాయి మాదిగ, మాదిగ మహిళా సమాఖ్య గ్రామ అధ్యక్షురాలు కోరని మల్లమ్మ, ఆయా గ్రామాల పెన్షన్‌దారులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు ఒక మొక్కను తప్పనిసరిగా నాటాలి

**– బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్ గౌడ్**





కొందుర్గు, మేజర్‌న్యూస్(సెప్టెంబర్ 25): ప్రతి ఒక్కరు కనీసం ఒక మొక్కనైనా తప్పని సరిగా నాటాలని బిజెపి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ్‌భూపాల్ గౌడ్ కోరారు. గురువారం మండల పరిధిలోని లక్ష్మీదేవునిపల్లిలో దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా 2వేల మొక్కలు నాటేందుకు శ్రీకారం చుట్టారు. అంతకు ముందు గ్రామాలో పార్టీ జెండాను శివకుమార్ గౌడ్ ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రాజ్‌భూపాల్ గౌడ్ మాట్లాడుతూ దీన్‌దయాల్ ఉపాధ్యాయ ఆలోచనలతో ప్రేరణ పొంది ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలని, వృక్షం ఉంటే వాయువు, నీరు, జీవం అన్నీ ఉంటయని అన్నారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అందె బాబయ్య మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్క పెరిగి పెద్దదై మనకు కావలసిన ప్రాణవాయువును అందిస్తాయని, వర్షాలు సంవృద్ధిగా కురుస్తాయని అన్నారు. అలాగే కొందుర్గు మండల కేంద్రంలోని శ్రీలక్ష్మీనర్సింహ్మాస్వామి దేవాలయం ప్రాంగణంలో దీన్‌దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా కార్యక్రమాల్లో రాష్ట్ర కార్యవర్గసభ్యులు అందె బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు సి లక్ష్మీకాంత్‌రెడ్డి, సేవ పక్వాడ్ జిల్లా కో–కన్వినర్ పసుపుల ప్రశాంత్, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఈసరి సత్యనారాయణ, నాయకులు మంగన్నగారి బలవంత్‌రెడ్డి, ఇస్నాతి శ్రీనివాస్, సుధాకర్ అప్ప, లష్కర్ నాయక్, కొమరబండ శ్రీశైలం, బోయ కురుమయ్య, భూషణ్ పటేల్, పిట్టెల సురేష్, వంశీకృష్ణ, కృష్ణయ్య, యాదయ్య, నవీన్, గోపాల్, శివ, అశోక్, మధు, గోపయ్య, చంద్రశేఖర్, నరేందర్, నర్సింలు, శ్రీనివాస్, రమేష్, గణేష్, మల్లేష్, చందు, రాజు, అనిల్‌కుమార్ గౌడ్, రంగన్నగౌడ్, నవాదిరెడ్డి, కార్తీక్ యాదవ్, చంద్రశేఖర్ చారి, ఎర్ర రవి, రాజు నాయక్, లక్ష్మయ్య, గాలి శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూర్ సి.ఐ నర్సింహ్మారావు బదిలీ

**నూతన సి.ఐగా కొత్తూర్‌కు రానున్న జి. నర్సయ్య**



కొత్తూర్, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): కొత్తూర్ పోలీస్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న నర్సింహ్మారావు బదిలీపై జీడిమెట్ల ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌కు నరసింహారావు బదిలీ కాగా ఆయన స్థానంలో షాద్‌నగర్ రూరల్ సి.ఐగా పనిచేస్తున్న జి. నర్సయ్యను కొత్తూర్ నూతన సి.ఐగా బదిలీ చేస్తూ సైబరాబాద్ పోలీస్ కమీషనర్ ఉత్తర్వులు వెలువరించారు. ఇదిలా ఉండగా కొత్తూరు సి.ఐ నర్సింహ్మారావు సడెన్‌గా బదిలీ కావడం పట్ల కారణాలు ఏమై ఉండవచ్చని స్థానికులు చర్చించుకుంటున్నారు.

# ఆర్కపల్లిలో ఘనంగా పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో గురువారం పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని బిజెపి బూత్‌కమిటి అధ్యక్షులు యాచారపు రాములుగౌడ్, బండ మల్లయ్యల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బిజెపి నాగర్‌కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు దండు శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామంలోని రహదారుల వెంట, గ్రామపంచాయతి కార్యాలయం వద్ద వివిధ రకాల మొక్కలు నాటారు. కార్యక్రమంలో బిజెవైఎం జిల్లా కార్యవర్గసభ్యులు జమలాపురం రామ్‌కిషన్, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులు ఆదిమల్ల గిరి, ఏర్పుల సైదులు, కిట్టు, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# పత్తిపంటలను పరిశీలించిన జిల్లా వ్యవసాయాధికారిణి

**ఏఓ అరుణకుమారితో కలిసి సింగిల్‌విండోలో యూరియా పంపిణీ రికార్డుల పరిశీలన**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మాడ్గుల మండలంంలోని వివిధ గ్రామాలలో వానాకాలం సీజన్‌లో సాగుచేసిన పత్తిపంటలను గురువారం రంగారెడ్డి జిల్లా వ్యవసాయాధికారిణి ఉష పరిశీలించారు. ఈసందర్భంగా మండల వ్యవసాయాధికారిణి అరుణకుమారి, ఏఓ జ్యోత్స్నలతో కలిసి మండల పరిధిలోని ఇర్విన్, గిరికొత్తపల్లి, నల్లజెర్వు, రాందుగ్యాల గ్రామాల శివార్లలో సాగుచేసిన పత్తిపంటలను పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా పత్తిలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని, నానో యూరియా వాడకం పై రైతులకు ఆమె అవగాహన కల్పించారు. నానో యూరియా వాడకంతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని రైతులకు సూచించారు. అదేవిధంగా వివిధ గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారులు నమోదు చేస్తున్న పంటల నమోదు ప్రక్రియను జిల్లా వ్యవసాయాధికారిణి పరిశీలించారు. అనంతరం మాడ్గుల మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రంను సందర్శించి రైతులకు పంపిణి చేసిన యూరియాకు సంబంధించిన రికార్డులు తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయాధికారిణి వెంట మండల వ్యవసాయ అధికారిణి డి. అరుణకుమారి, వ్యవసాయవిస్తరణ అధికారిణి కె. జ్యోత్స్న, పిఏసిఎస్ సీఈవో యాదయ్య, ఆయా గ్రామాల రైతులు ఉన్నారు.



# గేటెడ్ కమ్యూనిటీలో ఓయో పేరుతో అసాంఘిక కార్యకలాపాలు

## పోచారం మున్సిపల్ ప్రజలు తీవ్ర ఆందోళన

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్(సెప్టెంబర్,25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఘట్కేసర్ మండలం, పోచారం మున్సిపాలిటీ పరిధిలోని అన్నోజిగూడ సంస్కృతి టౌన్‌షిప్ గేటెడ్ కమ్యూనిటీ కాలనీ సమీపంలోని ఓ రెసిడెన్షియల్ భవనాన్ని "ఓయో" పేరుతో వాణిజ్యపరంగా వినియోగిస్తూ అసాంఘిక కార్యకలాపాలు కొనసాగుతున్నాయని స్థానికులు ఆరోపిస్తున్నారు.

జిల్లాలోని కూకట్పల్లిలో నివసిస్తున్న అవ్వారి అరుణ (బ్యాంకు ఉద్యోగి), ఆమె భర్త ఎన్.మోహన్ రావు (ఏపీలో జెనో అధికారి) పోచారంలో రెండు భవనాలను నిర్మించారు. ఒక భవనాన్ని పలు కుటుంబాలకు అద్దెకు ఇవ్వగా, మరొక భవనాన్ని (ఇంటి నంబర్ 13-10/75) మొదట కాలేజీ విద్యార్థుల హాస్టల్‌గా ఇచ్చారు. కొద్ది కాలానికే హాస్టల్‌ను మూసివేసి, గత మూడు నెలలుగా "ఓయో"గా మార్చి "కాకతీయ గ్రాండ్ హొటల్" పేరుతో నిర్వహిస్తున్నారు.

స్థానికులు పేర్కొన్న వివరాల ప్రకారం, హైదరాబాద్ నగరానికి చెందిన నార్త్ ఇండియన్లను రిసెప్షన్ సిబ్బందిగా నియమించి, సీసీ కెమెరాలు అమర్చి "ఓయో" పేరుతో కొనసాగిస్తున్నారు. విద్యార్థులు, ఉద్యోగస్తులు, ఇతర రాష్ట్రాలకు చెందిన మహిళలను ఇక్కడకు తరలించి అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని అనుమానం వ్యక్తం అవుతోంది. పుట్టినరోజు పార్టీల పేరుతో రాత్రింబగళ్లు మద్యం, డ్రగ్స్ వాడకం జరుగుతుండటంతో కాలనీలో శాంతి భద్రతలు దెబ్బతింటున్నాయని కాలనీ వాసులు చెబుతున్నారు.



ఓయో పేరుతో వ్యాపారం నిర్వహిస్తున్న నిర్వాహకులు...




ఈ భవణంలోనే ఓయో వ్యాపారం..

ఇంటికి పార్కింగ్ సౌకర్యం లేకపోవడంతో రోడ్లపై వాహనాలు నిలిపి వేయడం, ప్రైవేట్ హైస్కూల్ విద్యార్థుల రాకపోకలకు ఆటంకం కలగడం, తల్లిదండ్రులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయి. కొన్నిసార్లు ఓయోకు వచ్చినవారి, స్కూల్‌కు వచ్చిన వారి మధ్య ఘర్షణలు జరిగినట్లు సమాచారం. సమీపంలోని ఎస్టీ కాలనీ ప్రజలు, మహిళా ఉద్యోగులు, కార్మికులు కూడా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఇప్పటికే ఈ సమస్యపై మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్‌కు, జిల్లా విద్యా శాఖ అధికారులకు స్థానికులు వినతిపత్రం అందజేశారు. స్థానిక మున్సిపల్ కమిషనర్‌కి, పోలీస్ స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేశారు. జిల్లా ఉన్నతాధికారులు తక్షణం దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

# శుభ్రత మన బాధ్యత

- ప్రజల సహకారంతోనే ప్రభుత్వ పథకాలు సక్సెస్
- కీసరలో చీపురు పట్టి చెత్తను తొలగించిన కమిషనర్ వెంకట్ రెడ్డి




**కీసర, మేజర్ న్యూస్,(సెప్టెంబర్ 25) :** మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని దమ్మాయిగూడ మున్సిపల్ కమిషనర్ నూకల వెంకట్ రెడ్డి పిలుపునిచ్చారు. స్వచ్ఛతా హీ సేవా -2025 కార్యక్రమంలో భాగంగా కమిషనర్ వెంకట్ రెడ్డి కీసరలో పర్యటించారు. గురువారం ఇందిరమ్మ కమిటీ సభ్యులు, స్థానిక మాజీ ప్రజాప్రతినిధులతో 'ఏక్ దిన్ ఏక్ గంట ఏక్ సాత్' నివాదంతో పారిశుద్ధ్య పనుల్లో పాల్గొన్నారు. అధికారులు, స్థానిక నేతలతో కలిసి కీసర పోచమ్మ ఆలయం వద్ద చీపురు పట్టి పరిసరాలను శుభ్రం చేశారు. ప్లాస్టిక్ వ్యర్థాలను తొలగించారు. ఈసందర్భంగా కమిషనర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వం చేస్తు న్న కార్యక్రమాలకు ప్రజల సహకారం ఉంటేనే విజయవంతం అవుతాయని పేర్కొన్నారు. ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగాలని ఆకాంక్షించారు. అంతకు ముందు కమిషనర్ వెంకట్ రెడ్డి కీసర వార్డు కార్యాలయం వద్ద స్థానిక నేతలు, గ్రామస్థులతో ముఖాముఖి నిర్వహించారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అభివృద్ధి విషయాలు, సమస్యల పరిష్కారం కోసం ఎపుడైనా సంప్రదించండి 24గంటలు అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. కమిషనర్ ముఖముఖిలో స్పందించిన తీరుకు గ్రామస్థులు ప్రత్యేకంగా సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో శానిటేషన్ ఇంస్పెక్టర్ రాంరెడ్డి, వార్డ్ అఫిసర్ అజయ్, దమ్మాయిగూడ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్ప రామారావు, మండల పార్టీ అధ్యక్షులు కొల కృష్ణ యాదవ్, గ్రామశాఖ పార్టీ అధ్యక్షులు జూపల్లి రవీందర్,మాజీ ఎంపీటీసీ బెలిదే రమేష్ గుప్తా, ఇందిరమ్మ కమిటీ నాయకులు రామిడి విజయ్ రెడ్డి, కర్రె భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.







# స్వదేశీ జాగరణ్ మంచ్

- పరిగి పట్టణ నూతన కమిటీ ఎన్నిక...
- పరిగి పట్టణ కన్వీనర్ దోమ శ్రీశైలం

పరిగి. మేజర్ న్యూస్. సెప్టెంబరు 25: స్వదేశీ జాగరణ్ మంచ్ పరిగి పట్టణ నూతన కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్వదేశీ జాగరణ మంచ్ పరిగి పట్టణ కన్వీనర్‌గా దోమ శ్రీశైలం, పట్టణ కో కన్వీనర్‌గా తోతు మోని శ్రీనివాస్, పట్టణ కో కన్వీనర్‌గా గొల్ల రాము, పట్టణ మహిళా కన్వీనర్‌గా గున్నారం అనూష, కో కన్వీనర్‌గా కావాలి లక్ష్మి, పట్టణ మహిళా ప్రముఖ్‌గా మఠం అన్నపూర్ణ, మహిళా సహప్రముఖ్‌గా జంగం పుణ్యవతి, ప్రచార ప్రముఖ్‌గా పర్యమోని బాబులు ఎన్నిక అయ్యారు. ఈ పరిగి పట్టణ కమిటీని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ విద్యార్థి విభాగం వెన్నచేడ్ శ్రీశైలం ప్రకటించారు.

రాబోయే కాలం స్వదేశీ ఉద్యమాన్ని ఉధృతంగా ముందుకు తీసుకుపోవడానికి కావలసిన కార్యచరణ ఈ సందర్భంగా చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో స్వదేశీ జాగరణ మంచ్ పాలమూర్ విభాగ్ కన్వీనర్ వేముల ప్రభాకర్ రెడ్డి, పరిగి అసెంబ్లీ కన్వీనర్ కోస్గి కృష్ణ, టీజేఏసీ వికారాబాద్ జిల్లా చైర్మన్ ముకుంద నాగేశ్వర్, ముకుంద తదితరులు పాల్గొన్నారు.








కీసర సెరినిటీ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు వైభవంగా జరిగాయి. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయురాలు పట్టు వస్త్రాలు ధరించి తెలంగాణ సాంప్రదయమైన బతుకుమ్మ వేడుకను గురువారం అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యజమాన్యం కరస్పాండెంట్ రెవండే Rev ఫాదర్ వరప్రసాద రావు.

ప్రిన్సిపాల్ మధు సుధన్, అడ్మినిస్ట్రేటివ్ ఫాదర్ కుమార్ మరియు విద్యార్థులు, ఉపాధ్యాయ బృంధం పాల్గొన్నారు.... **కీసర,మేజర్ న్యూస్:**

# పంట నష్టపరిహారం అందించాలి

**జీ.సురేశ్‌కుమార్,**
**రైతు సంఘం జిల్లా కార్యదర్శి**



**కొడంగల్, మేజర్ న్యూస్ (సెప్టెంబరు 25):** వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పరిహారం అందించాలని రైతు సంఘం జిల్లా కార్యదర్శి జీ.సురేశ్‌కుమార్ అన్నారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికారాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన అకాల వర్షాలకు పంటలు దెబ్బతిని రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా వర్షాలకు నష్టపోయిన పంటలను వ్యవసాయ అధికారులతో పరిశీలన చేయించి రైతులకు పరిహారం అందించాలన్నారు.

# ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు...




పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న బిజెపి నాయకులు

**కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25)** కుల్కచర్ల మండల కేంద్రంలోని బిజెపి ప్రాంతీయ కార్యాలయంలో గురువారం పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు మండల అధ్యక్షుడు గుడాల వెంకటేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కరణం ప్రహ్లాద్ రావు హాజరై మాట్లాడుతూ...అంత్యోదయ సిద్ధాంతంతో కోట్లాది మంది పేద ప్రజల జీవితాలలో వెలుగులు నింపాలని ఆకాంక్షించిన మహనీయులు, పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ అన్నారు.

ఆయన కృషి, ఆశయం ప్రతి కార్యకర్తకు మార్గదర్శకం. వారి ఆదర్శాలను కొనసాగిద్దాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కాటన్ పల్లి, అంజిలయ్య, జిల్లా కార్యవర్గ సభ్యుడు గాదె మహిపాల్ ముదిరాజ్, మండల ఉపాధ్యక్షులు కొండ ఆంజనేయులు, ప్రసాద్ రావు, అంతారం బూత్ అధ్యక్షులు పెరమళ్ళ మొగులయ్య, కులకచర్ల మాజీ వార్డు మెంబర్ హేమలమ్మ, సీతమ్మ వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



నాగారం మున్సిపల్ పరిధిలోని 14వ వార్డు సంతోష్ నగర్ కాలనీ నుండి ప్రధాన దారి సిసి రోడ్డు పనులను గురువారం నాగారం మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముప్పు శ్రీనివాస్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. కార్యక్రమంలో నాగారం మాజీ కౌన్సిలర్ మాదిరెడ్డి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గణపురం కొండల్ రెడ్డి, కాలనీ అధ్యక్షులు హనుమంతరావు, కేశవ రెడ్డి, లింగం చారి, కాలనీవాసులు పాల్గొన్నారు... **కీసర,మేజర్ న్యూస్, (సెప్టెంబర్ 26):**

# మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో వైన్ షాప్స్ టెండర్స్ డ్రా పూర్తి

- సెప్టెంబర్ 26 నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తుల స్వీకరణ
- అక్టోబర్ 23న డ్రా



టోకెన్ చూపి డ్రా నిర్వహిస్తున్న కలెక్టర్... మను



కలెక్టర్ సమక్షంలో డ్రా నిర్వహిస్తున్న అధికారులు

**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 25):** తెలంగాణ ప్రభుత్వం కొత్త వైన్స్ షాప్స్ కేటాయింపుకు నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు 2025-27 కాలానికి టెండర్ ప్రక్రియ నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 26 (శుక్రవారం) నుంచి అక్టోబర్ 18 వరకు దరఖాస్తులు స్వీకరించ నున్నారు. అనంతరం అక్టోబర్ 23న డ్రా విధానం లో కొత్త వైన్స్ షాపులు కేటాయించ బడనున్నాయి. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో డ్రా కార్యక్రమం గురువారం జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మనుచౌదరి సమక్షంలో నిర్వహించబడింది. మేడ్చల్ ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని 118 దుకాణాలకు గాను - 101 దుకాణాలు ఓపెన్ కేటగిరీకి, 11 గౌడ కులస్తులకు, 5 షెడ్యూల్డ్ కులాలకు, 1 షెడ్యూల్డ్ తెగలకు కేటాయించ బడ్డాయి. మల్కాజిగిరి ఎక్సైజ్ యూనిట్ పరిధిలోని 88 దుకాణాలకు గాను- 68 దుకాణాలు ఓపెన్ కేటగిరీకి, 12 గౌడ కులస్తులకు, 7 షెడ్యూల్డ్ కులాలకు, 1 షెడ్యూల్డ్ తెగలకు కేటాయించబడ్డాయి.

ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి, జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి, జిల్లా ఎస్సీ డెవలప్‌మెంట్ అధికారి, అలాగే మేడ్చల్, మల్కాజిగిరి యూనిట్ల జిల్లా ఎక్సైజ్ అధికారులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారుల పనులు వేగవంతం చేయాలి : కలెక్టర్ మను చౌదరి

- భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియపై సమీక్ష
- ప్రతి కేసు పూర్వాపరాలు తెలుసుకొని చర్యలు తీసుకోవాలని ఆదేశాలు




**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 25):** జిల్లాలో జరుగుతున్న జాతీయ రహదారుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని, భూసేకరణ మరియు పరిహారం పంపిణీ ప్రక్రియలో ఎలాంటి ఆలస్యం జరగకుండా చూడాలని కలెక్టర్ మను చౌదరి సంబంధిత అధికారుల ను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ విసి హాలులో జాతీయ రహదారుల నిర్మాణాలపై నిర్వహించిన సమీక్షా సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మను చౌదరి మాట్లాడుతూ, "జిల్లాలో జాతీయ రహదారుల నిర్మాణానికి సంబంధించి భూసేకరణ, పరిహారం పంపిణీ ప్రక్రియను వేగవంతం చేయాలి. నిర్మాణంలో ఉన్న ప్రాజెక్టు పనులను నిర్దేశిత కాలంలో పూర్తి చేయాలి" అని స్పష్టం చేశారు.రోడ్డు విస్తరణకు సంబంధించిన సమస్యలను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, కోర్టు కేసులపై వివరాలు సేకరించారు. ప్రతి కేసు పూర్వాపరాలు తెలుసుకొని తీసుకోవాల్సిన చర్యలపై అధికారులకు అవసరమైన సూచనలు చేశారు. ఈ సమావేశంలో కీసర ఆర్డిఓ వెంకట ఉపేందర్ రెడ్డి, ఎస్డిసిఎల్ సూపరింటెండెంట్ మాలతి, ఎన్‌హెచ్ఎ పిడి శ్రీనివాసరావు, మేడ్చల్ తహసీల్దార్ భూపాల్ తదితరులు పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాలను సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటాం...

- జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి హెచ్చరిక
- పెద్ద ఎత్తున గంజాయి పట్టివేత
- నిందితునిపై కేసు నమోదు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా టీమ్ తాండూరు పట్టణంలో గంజాయి రవాణా జరుగుతుందని నమ్మదగిన సమాచారం మేరకు గురువారం మధ్యాహ్నం ఒంటి గంట ప్రాంతంలో తనిఖీలు నిర్వహిస్తుండగా కర్ణాటక రాష్ట్రం నుండి జిల్లాకు గంజాయి రవాణా చేస్తున్న వ్యక్తి ని పట్టుకోవడం జరిగింది. ఈ తనిఖీల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని కలబుర్గి జిల్లా, సేడం పట్టణానికి ఖాసిమ్ పటేల్ అలియాస్ ఖాసిమ్ (29) కర్ణాటక నుండి రైలు ద్వారా తాండూర్ కి గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు.పట్టుబడిన ఖాసిం పటేల్ వద్ద నుండి 1,100 గ్రాములు డ్రై గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.పట్టుబడిన నిందితున్ని, స్వాధీనం చేసుకున్న ఎండు గంజాయిని తదుపరి విచారణ నిమిత్తం తాండూరు పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ మేరకు తాండూర్ పోలీసు స్టేషన్ లో ఖాసిం పై ఎన్డిపిఎస్ చట్టం సెక్షన్ 42(2) ప్రకారం కేసు నమోదు చేశారు.

అదేవిధంగా గంజాయి పెంపకం, రవాణ, అమ్మకం లాంటి చర్యలకు సంబంధించిన సమాచారం తెలిస్తే సమీప పోలీసు స్టేషన్‌లో తెలపాలని జిల్లా ఎస్పి నారాయణరెడ్డి సూచించారు. ఈ గంజాయి ఎక్కడ తయారు అవుతుంది, దీని వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా అనే కోణంలో పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారని తెలిపారు. ఇలాంటి చట్ట వ్యతిరేక మాదక ద్రవ్యాల రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ అన్వర్ పాషా, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు.

# నేడు రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు
# నిర్వహించనున్న మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి...

- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వీరేందర్ రెడ్డి

తాండూర్ రూరల్ ,మేజర్ న్యూస్( సెప్టెంబర్ 25):నేడు తాండూర్ మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తాండూరు మండల పరిధిలోని కొత్లాపూర్ గ్రామంలో శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొంటారని మండల పార్టీ అధ్యక్షుడు వీరేందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా సంగెం కలాన్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తలతో సమావేశం నిర్వహిస్తారని తెలిపారు. కావున తాండూరు మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు పాల్గొనాలని ఆయన కోరారు.



# కొత్తగూడలో ఘనంగా దీన్ దయాల్ పండిట్ జయంతి వేడుకలు



స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో పాల్గొన్న మల్లారెడ్డి

**కందుకూరు, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25):**భారతీయ జనతా పార్టీ సిద్ధాంతకర్త పండిట్ దీన్ దయాల్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.దీన్ దయాల్ జయంతి సందర్భంగా ప్రధాని మోడి జన్మదిన వారోత్సవాలలో భాగంగా గురువారం మండలంలోని కొత్తగూడ ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో బూత్ అధ్యక్షులు ఎలిమినేటి వినోద్‌గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్, మాజీ మండల అధ్యక్షులు సాధ మల్లారెడ్డి,బీజేవైయం మాజీ జిల్లా ఉపాధ్యక్షులు సామ సురేందర్‌రెడ్డి, నాయకులు అరవింద్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి,తల్లోజు భరత్ చారి, మెరుగు కిరణ్, ఎల్లారెడ్డి, దినేష్ గౌడ్, బన్నీనవదీప్, సాయి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ అరెస్టులు దుర్మార్గమైన చర్య

- సీఐటీయు మండల కన్వీనర్ శ్రీనివాస్



**కందుకూరు,మేజర్‌న్యూస్(సెప్టెంబర్25):** అంగన్వాడీ సమస్యల పరిస్కరించాలని గురవారం చలో హైద్రాబాద్‌కు పిలుపు నివ్వడంతో ముందుస్తు అరెస్టులు చేసి పోలీస్టేషన్‌కు తరలించడం దుర్మార్గమైన చర్య అని సీఐటీయు మండల కన్వీనర్ బుడ్డీరపు శ్రీనివాస్ అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..హక్కుల కోసం పోరాడుతున్న అంగన్వాడీ టీచర్లను చలో సెక్రటిరియేట్ రాకుండా నిర్భందించడం ఏమిటి అన్ని ప్రశ్నించారు. అధికారంలోకి రాక ముందు రేవంత్‌రెడ్డి అనేక వాగ్దానాలు ఇచ్చారని,అధికారంలోకి వస్తే అంగన్వాడీ టీచర్లకు కనీసం 18 వేల రూపాయల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇచ్చిన హామీలు నెరవేర్చకపోగా ఏరాష్ట్రంలో ఫ్రీ ప్రైమరీ తీసుకవచ్చి అంగ న్వాడీ టీచర్లను పొట్ట కొట్టడానికి రాష్ట్ర ప్రభుత్వ కుట్ర చేస్తుందని అన్నారు.ఎఫ్ఆర్‌సీని రద్దు చేయాలని ఒకేఆన్‌లైన్‌యాప్ ఉండాలని 5జీతో కూడిని నెట్‌వర్క్ ముబైల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఐసీడీసీ మంత్రి ఇచ్చిన హామీ ప్రకారం 24 రోజుల సమ్మె వేతనాలు ఇవ్వాలని, రిటర్‌మెంట్ బెనిఫిట్స్ జీవో నెం 8 సవరించాలని పెంచినరిటర్‌మెంట్ బెనిపిట్స్ వెంటనే ఇవ్వాలని, అంగన్వాడీ టీచర్లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# ఈసీఐఎల్ లో "కోరల్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్" ప్రారంభానికి సిద్ధం

- 50 పడకల సామర్థ్యంతో.. మహిళలు, పిల్లలకు సమగ్ర వైద్యసేవల భరోసా



**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్, 25):** మేడ్చల్ జిల్లా, ఈసీఐఎల్ పరిసర ప్రాంత ప్రజలకు శుభవార్త.. త్వరలోనే 50 పడకల సామర్థ్యంతో అత్యాధునిక సదుపాయాలను కలిగిన కోరల్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ హాస్పిటల్ పూర్తి స్థాయిలో ప్రజలకు అందుబాటులోకి రానుంది. తక్కువ ధరల్లోనే అత్యుత్తమ వైద్యసేవలు అందించడమే తమ ప్రధాన లక్ష్యమని నిర్వాహకులు వెల్లడించారు.గురువారం హాస్పిటల్ ఆవరణలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కోరల్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ సునీత కరుణాసాగర్ మాట్లాడుతూ, "మహిళలు, పిల్లలకు ఒకే వేదికపై సమగ్ర వైద్యసౌకర్యాలను అందించేందుకు మేము సిద్ధమవుతున్నాం. ఇకపై స్థానిక ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా నే నాణ్యమైన వైద్యసేవలు పొందగలరు. తక్కువ ధరల్లోనే అత్యున్నత స్థాయి వైద్యసేవలను అందించడం మా హాస్పిటల్ ప్రధాన లక్ష్యం" అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు అంబటి చెన్నకిష్టయ్య, డాక్టర్ శ్వేత వినోద్, శ్రీలత విద్యాసాగర్, కేర్ హాస్పిటల్ మలక్‌పేట్ కార్డియాలజిస్ట్ డాక్టర్ నవీన్‌తో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా..!

- అధికారుల కనుసైగల్లో అక్రమ ఇసుక దందా
- అక్రమ ఇసుక రవాణాకు అడ్డుకట్ట పడేనా..?

**బొంరాస్‌పేట్, మేజర్‌న్యూస్ (సెప్టెంబరు 25) :**



బొంరాస్‌పేట్ మండలంలో అక్రమ ఇసుక రవాణా యథేచ్ఛగా కొనసాగుతున్నా పట్టించుకునే అధికారులు కరువయ్యారు. మహంతీపూర్ వాగు నుంచి అక్రమ ఇసుక దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా కొనసాగుతోంది. ఈ అక్రమ దందాను అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారనే ఆరోపణలు వెలువడుతున్నాయి. పక్కనే ఉన్న యాలాల మండలంలో అక్రమ ఇసుక రావాణాకు తావు ఇవ్వకుండా పోలీసులు కట్టడి చేస్తున్నా.. బొంరాస్‌పేట్ మండలంలో మాత్రం అధికారులు తమకు ఏమి పట్టనట్లు వ్యవహరించడం శోచనీయం. తాజాగా గురువారం పట్టపగలే మహంతీపూర్ వాగు నుంచి దాదాపు 15 ట్రాక్టర్‌ల ద్వారా ఇసుకను నాగిరెడ్డిపల్లి, కొడంగల్ మీదుగా తరలించినా అడ్డుకునే నాథుడే కరువయ్యాడు. ఈ విషయం పోలీసులు, రెవెన్యూ అధికారులకు తెలిసినా చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారనే స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండలంలో అక్రమ ఇసుక రవాణాను అడ్డుకునేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రిలో వృద్దులను పరమార్శించిన

# యల్‌యన్‌ఆర్ యువసేన వ్యవస్థాపకుడు

## ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు

**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25)ః**

హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో ఉచిత కంటి ఆపరేషన్‌లు చేయించుకున్న వృద్దులను గురువారం తాండూరు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు, యల్‌యన్‌ఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షుడు లోంక నర్సిములు హైద్రాబాద్ లో పరమార్శించారు. పెద్దేముల్ మండల హన్మాపూర్ గ్రామంలో ఈ నెల 23 న హైద్రాబాద్ శంకర ఆసుపత్రి అద్వర్యంలో కంటి పరీక్షలు నిర్వహించి 30 మంది వృద్దులను ఆపరేషన్ చేయండం జరిగిందన్నారు. ఈ సందర్భంగా నర్సిములు మాట్లాడుతూ ప్రతి నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలన్న లక్ష్యంతో సుమారు ఆరు నెలల నుండి మారు మూల గ్రామాలల్లో కంటి క్యాంపులు నిర్వహించటం జరుగు తుందన్నారు. తాండూరు నియోజక వర్గంలోని పెద్దేముల్, తాండూరు, బషీరాబాద్, యాలాల మండలాల్లో ఇప్పటి వరకు 16 కంది క్యాంపులు ఏర్పాటు చేసి 800ల మంది నిరుపేదలకు కంటి ఆఫరేషన్‌లు చేయించడం జరిగిందన్నారు. అంతేగాకుండా 6000 వేల మందికి కంటి పరీక్షలు చేయించడం జరిగిందన్నారు. శంకర కంటి ఆసుపత్రి డాక్టర్‌లు అడిగిన వెంటనే ప్రతి పేద కుంటుబానికి మెరుగైన వైద్య సేవలు అందించాలన్న ఉద్దేశంతో హైద్రాబాద్ శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో గ్రామాలల్లో ఉచిత కంటి వైద్య శిభిరాలతో పాటు ఆపరేషన్‌లు చేయడం జరుగు తుందని కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లోంక నర్సిములు అన్నారు. ఓ చిన్న కంటి ఆఫరేషన్ చేయించాలన్న సుమారు రూ.30 నుండి రూ.50 వేలు ఖర్చుతో కుడుకున్న పని అని, ఉచిత వైద్య క్యాంపు ద్వార వందలాది పేదలకు ఉచిత కంటి ఆఫరేషన్‌లు చేయించడంతో పేదలు లోంక నర్సిములు సేవలు ఎన్నడు మరువ లేదని పలువురు తెలియచేశారు. ఆయనతో పాటు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.



హైద్రాబాద్‌లో వృద్దులను
పరమార్శిస్తున్న లోంక నర్సిములు

# గాయత్రి మాత అవతార మేత్తిన భవాని మాత



**పెద్దేముల్,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25)ః**

మండల పరిదిలోని పెద్దేముల్‌తండాల్లో తుల్జా భవాన్ని దేవాలయంలో షరణు నవ రాత్రులో భాగంగా గురువారం తుల్జా భవాన్ని మాతకు పూజారి రాజు పంతులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. నవ రాత్రులో భాగంగా తుల్జా భవాన్ని అమ్మవారిని గాయత్రి మాతగ అవతార మెత్తించారు. ఉదయం, సాయంత్రం ప్రత్యేక పూజలు నిర్వహించటం జరుగుతుందని పూజారి రాజు పంతులు తెలియచేశారు. పది సంవత్సరాల నుండి నవ రాత్రుల ఉత్సవాల కార్యక్రమం పెద్దేముల్‌తండా తుల్జా భవాన్ని దేవాలయంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. గ్రామస్థులు ,భక్తులు వచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గోనడంతో పాటు , నవ రాత్రులో భాగంగా ప్రత్యేక పూజలు చేయించుకోవచ్చని పూజారి పంతులు భక్తులకు తెలియచేశారు. 2016 సంవత్సరంలో తుల్జా భవాని మాత దేవాలయంను నిర్మాంచారు. అప్పటి నుండి నవ రాత్రి ఉత్సవాలతో పాటు శ్రావణ మాసం పూజ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. భక్తులు ఎవరైన ఈ కార్యక్రమంలో పాల్గోని తీర్థ ప్రసాదాలు స్వీకరించ వచ్చని రాజు పంతులు తెలియచేశారు.

# నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

## మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 24)
నిరుపేద కుటుంబాల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషిచేస్తుందని మార్కెట్ కమిటీ చైర్మన్ బి.ఎస్ ఆంజనేయులు ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సంతోష్ కుమార్, మాజీ ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు షర్ఫుద్దీన్, స్థానిక నాయకులు గుండా బాలకృష్ణ, అంబు, నందు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో మేకల కాపరి మృతి



**వికారాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):** మండల పరిధిలోని రాళ్ల చిట్టం పల్లి గ్రామంలో మేకల కాపరి విద్యుత్ షాక్‌తో మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. అదే గ్రామానికి చెందిన రాము (35) అనే మేకల కాపరి మేకలను మేపుతూ పొలంఅంచునకు వెళ్లాడు. ఈ క్రమంలో అడవి పందులను అడ్డుకునేందుకు ఓ రైతు వేసిన విద్యుత్ తీగలకు రాము తగలడంతో గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందాడు. రాముతో పాటు ఒక మేక కూడా మృతి చెందినట్లు గ్రామస్థులుతెలిపారు. ఈ సంఘటనతో గ్రామంలో విషాద ఛాయలుఅలుముకున్నాయి.

# ర్యాగింగ్ చేస్తే జీవితమే చీకటి - సీఐ బాలస్వామి




**ఘట్‌కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):**
ర్యాగింగ్‌లో పాల్గొనడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు చీకటిమయం అవుతుందని ఘట్‌కేసర్ సీఐ ఎం.బాలస్వామి హెచ్చరించారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధి ఘనాపూర్‌లోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, కెపిఆర్‌ఐటిసిఓఈలో గురువారం రాచకొండ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో యాంటి ర్యాగింగ్ అవగాహన కార్యక్రమంలో అయన పాల్గొని మాట్లాడుతూ ర్యాగింగ్ చట్ట విరుద్ధమని, ఇందులో పాల్గొనేవారిపై కఠిన చర్యలు తప్పవని, జైలు శిక్షలు పడే అవకాశముందని స్పష్టం చేశారు. కళాశాలలో సానుకూల వాతావరణం నెలకొల్పడం కోసం పరస్పర గౌరవం, క్రమశిక్షణ, బాధ్యత అవసరమని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఏ.శేఖర్, కెపిఆర్‌ఐటిసిఓఈ ప్రిన్సిపాల్ డా.కె. శ్రీనివాసరెడ్డి, కెపిఆర్‌ఐటి ప్రిన్సిపాల్ డా.ఎస్.శ్రీనాథ్ కాశ్యప్, చీఫ్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ జి.నాగరాజు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక బతుకమ్మ...

- పీర్జాదిగూడ నగర కమిషనర్ త్రిలేశ్వర్ రావు
- ఆటపాటలతో బతుకమ్మ సంబరాలు
- ఆనందంగా ఆడి పాడిన మహిళలు




**మేడిపల్లి ,మేజర్ న్యూస్(సెప్టెంబర్ 25):**
తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాల ప్రతీక బతుకమ్మ పండుగని పీర్జాదిగూడ నగర పాలక సంస్థ కమిషనర్ త్రిలేశ్వర్ రావు అన్నారు. ఈ మేరకు గురువారం నగరపాలక సంస్థ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. నగరపాలక సంస్థ పరిధిలోని ఆర్పీలు, స్వయం సహాయక సంఘాల మహిళలు, కార్యాలయ మహిళా సిబ్బంది తో కలిసి బతుకమ్మలను తయారుచేసి ఆటపాటలతో మహిళలు ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఐదవ రోజు అట్ల బతుకమ్మ సంబరాలను కన్నుల పండుగగా నిర్వహించినట్లు, తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు బతుకమ్మ ప్రతీక అని నగరపాలక సంస్థ కమిషనర్ టి ఎస్ వి ఎన్ త్రిలేశ్వర రావు తెలిపారు. బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించడం జరుగుతుందని,ఈ సంబరాలలో నగరపాలక సంస్థ పరిధిలోని మహిళలందరూ భాగస్వాములు కావాలని కమిషనర్ కోరారు.

# రైతు సంక్షేమమే లక్ష్యంగా సింగిల్‌విండో సేవలు

**▶▶ గడిచిన 5యేండ్లలో మేకగూడ సింగిల్‌విండో కోటి 54 లక్షల రూపాయల లాభాలను దక్కించుకున్నది**

**▶▶ సింగిల్‌విండో మహాజన సభలో మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ కంకంటి మంజులారెడ్డి**





నందిగామ, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): రైతుల సంక్షేమమే లక్ష్యంగా సింగిల్‌విండో ద్వారా సేవలందిస్తున్నట్లు నందిగామ మండలం మేకగూడ పిఏసిఎస్ చైర్మన్ కంకంటి మంజులారెడ్డి అన్నారు. మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో సభ్యత్వం కలిగిన రైతులందరికి స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను అందిస్తుండడంతో పాటు పంటల సాగుకు కావాల్సిన ఎరువులను రైతులకు సకాలంలో అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. నందిగామ మండలం మేకగూడ ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో గురువారం మహాజనసభ నిర్వహించారు. ఈ సభకు పాలకవర్గసభ్యులతో పాటు రైతులు హాజరుకాగా మహాసభను ఉద్దేశించి చైర్మన్ మంజులారెడ్డి మాట్లాడుతూ పాలకవర్గం, సిబ్బంది, రైతులందరికి సహకారంతో గడిచిన ఐదేళ్ల కాలంలో సొసైటీ కోటి 54 లక్షల రూపాయల లాభాలను అర్జించిందని తెలిపారు. అన్నదాతల అభివృద్ధి, సంక్షేమంపై సింగిల్‌విండో పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించినట్లు చెప్పారు. మేకగూడ సొసైటీలో సభ్యత్వం ఉన్న రైతుల నుంచి మంచి సహకారం లభించడం గర్వకారణమన్నారు. ఎఫ్‌పిఓ సభ్యత్వం, డిపాజిట్ల సేకరణ ప్రక్రియపై ఆమె అవగాహన కల్పించారు. రైతులు సొసైటీ ద్వార తీసుకున్న స్వల్పకాలిక, దీర్ఘకాలిక రుణాలను సకాలంలో చెల్లించిన రైతులను, పాలకమండలి సభ్యులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యులు యెన్నం బలవంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, ఎర్ర శ్రీనివాస్, యాదయ్య, రైతులు కంకంటి అనంతరెడ్డి , దామోదర్ రెడ్డి, రంగాపూర్ కల్పన, తల్లోజీ కవిత, శివకుమార్, అజీమ్, గోవర్ధన్ రెడ్డి, వనం బాల్ రెడ్డి, అరటి మల్లేష్, భీమయ్య, శంకర్ నాయక్, డి సురేష్, సీతారాం, సీఈఓ వినయ్ కుమార్, యాదయ్య, మోహన్ తదితరులు ఉన్నారు.

## గుఱ్ఱం పల్లి లో బి సి సేన అధ్యక్షుడు గా పెద్ద కుర్వ రమేశ్, ప్రధాన కార్యదర్శిగా కావలి హరిలు ఏకగ్రీవంగా ఎన్నిక

**- బిసి సేన మండల అధ్యక్షుడు బోయ చెన్నయ్య**





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:25): మండల పరిధిలోని గుఱ్ఱం పల్లి లో గురువారం నాడు ఘనంగా బి సి సేన మండల అధ్యక్షుడు చెన్నయ్య, ఉపాధ్యక్షుడు అమృతం దామోదర్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్ను కోవడం జరిగిందని బోయ చెన్నయ్య తెలిపారు. చెన్నయ్య మాట్లాడుతూ గుఱ్ఱం పల్లి గ్రామములో గురువారం నాడు ఏర్పాటు చేసిన కార్యక్రమములో ఏకగ్రీవంగా అధ్యక్షులుగా పెద్ద కూరవ రమేశ్, ఉపాధ్యక్షులుగా కావలి హరి, మాల్క నీ దేవేందర్ గౌడ్, కార్యదర్శులుగా. మల్కా నీ రజనీ కాంత్ గౌడ్, చిన్న కుర వ శ్రీనివాస్, కోశాధికారిగా భూసం రమేశ్, కార్యవర్గ సభ్యులు గా పి. కె. సాయికుమార్, పి. కె. బిమాయ్యా, ఈ డిగీ నందు, మాల్కా నీ నవీన్ గౌడ్, అన్నాసరం రమేశ్, పులి మద్ది గణేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నికైన ట్టు మండల బి సి సేన అధ్యక్షుడు బోయ చెన్నయ్య తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జాతీయ ఉపాధ్యక్షుడు మేకల వెంకటేష్, నర్సింహులు, బోయ చెన్నయ్య మాట్లాడుతూ గత 45 సంవత్సరాలుగా అర్. కృష్ణయ్య బి సి హక్కుల కోసం విద్య ఉద్యోగ రాజకీయ రంగాలలో బి సి లు అభివృద్ధి సాధించే విధంగా ఎన్నో పోరాటాలు చేశారు అని ఆయన అన్నారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ ము బి సి లకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసేంతవరకు ప్రభుత్వాన్ని నిద్ర పోనియమని చెన్నయ్య తెలిపారు. %ట%. ఈ కార్యక్రమంలో చౌదరి గూడెం గ్రామ అధ్యక్షుడు పుట్ట రాజు, నవీన్ కుమార్ పాల్గొన్నారు.

# తెలంగాణ సాంస్కృతిక, సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ

**★జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):తెలంగాణ సాంస్కృతిక, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ అని జల్ పల్లి మున్సిపల్ ప్రత్యేక అధికారి జి వెంకటనారాయణ అన్నారు. దసరా పండుగను పురస్కరించుకొనిజల్ పల్లి మున్సిపల్ కార్యాలయం ఆవరణలో గురువారం బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు. జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ బి వెంకట్రామ్ ఆధ్వర్యంలో మహిళ అధికారులు, ఉద్యోగులు, ఆర్పీలు, మహిళ సంఘాల సభ్యులు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, ఆనందంగా బతుకమ్మ ఆడుతూ అందరినీ ఉత్సాహపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. జల్ పల్లి మున్సిపల్ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయంలో బతుకమ్మ సంబరాలను నిర్వహించడం జరిగిందన్నారు. బతుకమ్మ మన సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబిస్తుందని, మహిళలను సంఘటితం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ కే లక్ష్మీనారాయణ, మహిళ నాయకురాలు కర్నాటి పద్మ, మున్సిపల్ రెవిన్యూ ఆఫీసర్ జ్యోతి రెడ్డి, మున్సిపల్ మహిళ ఉద్యోగులు, ఆర్పీలు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా నియమితులైన బిక్షపతి గౌడ్ ను సన్మానించిన దూగుంట్ల శ్రీధర్.



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 25) : రంగారెడ్డి జిల్లా పోక్సో కోర్టు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ గా నియమితులైన బిక్షపతి గౌడ్ ను గురువారం బీసీ న్యాయవాదుల సంఘం రాష్ట్ర కన్వీనర్ దూగుంట్ల శ్రీధర్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతు నామినేటెడ్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, జీపీ, ఏజీపీలు పోస్టలలో బి సి లకు 42% పోస్టులు కేటాయించాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు నాగేశ్వరావు, సమీర్, సందీప్, సత్యనారయణ, తదితరులు పాల్గొన్నారు.

## గడ్డ మల్లయ్య గూడలో స్వచ్ఛతా హి సేవ కార్యక్రమం



యాచారం, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 27 ): గ్రామీణ ప్రాంతాల్లో పరిసరాల పరిశుభ్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛత హి సేవ కార్యక్రమం మండల పరిధిలోని గడ్డ మల్లయ్య గూడ గ్రామంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా భారతరక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ అధికారి శ్రీలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... పరిసరాల పరిశుభ్రతలో మొక్కల పెంపకం ప్రధానమని, ప్రతి ఒక్కరు చెట్లు నాటాలని, పర్యావరణ పరిరక్షణలో చెట్ల ప్రాధాన్యత కీలకమన్నారు. రోజువారి జీవితంలో పరిసరాల పరిశుభ్రత పై అవగాహన పెంచుకోవాలని, ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని పేర్కొన్నారు. పేరుకు పోయిన వ్యర్థ పదార్థాల వల్ల రోగాల పై ప్రజలకు అవగాహన కలిపించాలని అధికారులకు తెలిపారు. కార్యక్రమంలో భాగంగ హార్టికల్చర్ ప్లాంటేషన్, మానవహారం, శ్రమాదాన కార్యక్రమాలు నిర్వహించి, సెల్ఫీ ఫోటోలు దిగారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రాధా రాణి, యం జీ ఎన్ ఆర్ ఈ జీ ఎస్ అధికారులు, మహిళా సంఘాలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## యాచారంలో దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి



యాచారం,మేజర్ న్యూస్ ( సెప్టెంబర్ 25): యాచారం మండల కేంద్రం లో దిన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి దినోత్సవం బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించారు. గురువారం మండల పార్టీ అధ్యక్షులు జరుపల విజయ్ నాయక్ అధ్యక్షతన దిన్ దయాల్ జయంతిని, ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం స్వచ్ఛ భారత్, సేవ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మర్రిపల్లి అంజయ్య యాదవ్ హాజరై మాట్లాడుతూ.. మహాత్ముని ఆలోచనలు, ఆవలంభించిన సిద్ధాంతాల వల్లనే భారతీయ జనతా పార్టీ తార స్థాయిలో ఉందని, ప్రధాని నరేంద్ర మోడీ దిన్ దయాల్ బాటలో ముందుకు వెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో బిజెపి సీనియర్ నాయకులు, విశ్రాంత ఉపాధ్యాయులు విష్ణు మూర్తి పంతులు,జిల్లా కార్యదర్శి రాజు, సేవ పక్వాడ జిల్లా కో కన్వినర్ మధుకర్ రెడ్డి, ఓబీసీ మోర్చా రాష్ట్ర నాయకులు గోగికర్ రమేష్, బిజెపి మాజి అధ్యక్షులు తాండ్ర రవీందర్, మాజి సర్పంచ్ రాయకంటి విజయ్ కుమార్,దేవరకొండ ఈశ్వర్, సంతోష్ గుప్త, మాజి ఉపసర్పంచ్ పల్లపు నరేష్, పత్తి రాజు, గడ్డం దయాకర్, కొండాపురం నాగరాజు, సంగేమ్ శ్రీనాథ్, కుంచారం సందీప్ రెడ్డి, కాలే శ్రీశైలం, కుంటి మల్లేష్, గంగల శ్రీశైలం,తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ సమస్యలు తీర్చడం చేతగాని ప్రభుత్వం

**సీఐటీయూ జిల్లా నాయకులు నీరటి మల్లేష్**





శంషాబాద్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) : అంగన్వాడీ టీచర్ల ఆయాల సమస్యలపై చలో కలెక్టరేట్ ముట్టడి సందర్భంగా ప్రభుత్వం అక్రమంగా ముందస్తుగా హౌస్ అరెస్ట్ చేయడం అన్యాయమని సిఐటియు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ మాట్లాడుతూ... అంగన్వాడీల సమస్యలను పరిష్కరించకుండా ఈ చేతగాని ప్రభుత్వం అరెస్టు చేయడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అంగన్వాడీలకు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా అడిగేందుకు కూడా అవకాశం ఇవ్వకుండా అరెస్టు చేయడం ఈ ప్రభుత్వం చేతగానితనం అధికారంలోకి ఎక్కడానికి ఏ ఉద్యోగి నైనా ఈ టీచర్ నైనా ప్రజలను మభ్యపెట్టి లేనిపోని అబద్ధపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడీలను అడిగినందుకు అడ్డుకోవడం అన్యాయమని అన్నారు ఈ ప్రభుత్వం టీచర్స్ అంగన్వాడీలు తలుచుకుంటే ఎలాంటి అడ్డంకులకైనా వెనక వెనుకాడేది లేదని ఎలాంటి ఉద్యమానికైనా రాష్ట్రవ్యాప్తంగా చేసి నీ అధికారాన్ని పీకి వేయడం ఖాయమని అన్నారు అరెస్టు చేసిన వారిలో సిఐటియు మండల నాయకుడు జె సామెల్ మరియు సి ఐ టి యు జిల్లా నాయకుడు నీరటి మల్లేష్ లను అరెస్టు చేశారు.

# తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్ళీ కేసీఆర్ రావాలి...

● వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ ● కోటపల్లిలో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



కోట్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): తెలంగాణ తల్లి చేతిలోకి బతుకమ్మ రావాలంటే మళ్లీ కేసీఆర్ రావాలని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ అన్నారు. గురువారం మైటీ ఫంక్షన్ హాల్‌లో కోట్ పల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సుందరి అనిల్ ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాల్లో ఆయన బిఆర్ఎస్ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... బతుకమ్మ సంబరాల్లో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బతుకమ్మ పండుగ మనసులని కలిపే వేదిక, సమాజాన్ని ఆధ్యాత్మికతతో నింపి ఆరోగ్యంగా ఉంచే ఒక ప్రక్రియ అని ఆయన పేర్కొన్నారు. పూలు, ఆకులతో అలంకరించి, వలయంలో తిరుగుతూ, చప్పట్లు కొడుతూ, పాటలు పడుతూ ప్రకృతి దేవతను ఆరాధించడం అనేది మనమంతా ప్రకృతిలో ఒక భాగమే అని చెప్పే గొప్ప సంస్కృతి అన్నారు. మహిళ తన జీవితంలో ఆనందం, వేదన, ఆకాంక్ష, ప్రార్థన అన్నింటినీ కలిపి ఆ భావాన్ని బతుకమ్మ పాటలో తెలుపుతుందన్నారు.తెలంగాణ ప్రజలకు వారి సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక బతుకమ్మ పండుగ, అట్లాంటి బతుకమ్మ పండుగకు ఇచ్చే చీరలకు ఇందిరమ్మ చీరలు అని పేరు పెట్టడం ఎంత వరకు సమంజసం? ఇందిరమ్మ కు తెలంగాణ కు ఏమిటీ సంభందం.?అని ఆయన ప్రశ్నించారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు బతుకమ్మ చీరలు అని తీసేసి ఇందిరమ్మ చీరలు అని పెట్టుకున్నారు, రానున్న రోజుల్లో బతుకమ్మ పండుగకు బదులు ఇందిరమ్మ పండుగ అంటారేమో? నని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# డివిజన్‌లో పర్యటించిన కార్పొరేటర్



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : కార్పొరేటర్ మహాలక్ష్మి రామన్ గౌడ్ దంపతులు గురువారం హిమాయత్ నగర్ డివిజన్లో పర్యటించారు. మున్సిపల్, జలమండలి ,శానిటేషన్ అధికారులతో కలిసి పర్యటించిన కార్పొరేటర్ సమస్యల పరిష్కారానికి సూచనలు చేశారు. ప్రజల ఫిర్యాదుకు అధికారులు వెంటనే స్పందించాలని కోరారు. అధికారులు సమన్వయం లేకుంటే సమస్యలు తీరవని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానికులు సుశీల్ కుమార్, ఆనంద్, హేమలత గుప్తా, లావణ్య, సుశీల ,మహేష్, జాకీ, జైస్వాల్ ,పూర్ణచంద్ర, రమేష్ ,జోసెఫ్ తదితరులు పాల్గొన్నారు.

# స్నేహ మహిళా సహకార సంఘం 15వ వార్షిక సర్వసభ్య సమావేశం ఘనంగా...

● మహిళా సాధికారతకు సొసైటీ వంతు కీలకం : అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య

మేడ్చల్ జిల్లా ప్రతినిధి,
**మేజర్ న్యూస్ (సెప్టెంబర్,25):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాకు చెందిన కీసర మండల స్నేహ మహిళా పరస్పర సహాయ సహకార పొదుపు మరియు పరపతి సొసైటీ ఆధ్వర్యంలో గురువారం 15వ వార్షిక సర్వసభ్య సమావేశం సొసైటీ నూతన భవనంలో అంగరంగ వైభవంగా జరిగింది. అధ్యక్షురాలు చినింగని స్వప్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ జిల్లా కో-ఆపరేటివ్ కార్యాలయం అసిస్టెంట్ రిజిస్ట్రార్ ఈశ్వరయ్య మాట్లాడుతూ %-% "మహిళలు ఆర్థిక స్వావలంబన సాధించి, సమాజంలో ముందంజలో నడవడానికి ఇలాంటి సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయి. మహిళల అభివృద్ధికి సొసైటీ వంతు అమూల్యం" అని అభినందించారు. అధ్యక్షురాలు చినింగని స్వప్న మాట్లాడుతూ, "స్నేహ మహిళా సొసైటీ కొన్ని ఏళు ్గా మహిళలకు పొదుపు, రుణ సదుపాయాలు అందిస్తూ ఆర్థికంగా బలోపేతం చేస్తోంది. రాబోయే రోజుల్లో మరింత విస్తృత స్థాయిలో సేవలు అందించేందుకు కృషి చేస్తాం. ప్రతి సభ్యురాలు ఆర్థికంగా ఎదగడమే మా ప్రధాన లక్ష్యం" అని తెలిపారు.




ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మేనేజర్ దుర్గేశ్, కీసర మేనేజర్ వీణ, సొసైటీ కార్యదర్శి సి. అనిత, డైరెక్టర్లు హారిక, లావణ్య, ఫాతిమా, నవనీత, లాస్య, గత పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా కలెక్టర్ మను చౌదరిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



జీడిమెట్ల మేజర్ న్యూస్ : మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ గురువారం మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరిని కలిశారు. ఈ సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని కొంపల్లి మున్సిపాలిటీలో మొగుళ్ళ కుంట చెరువు నుండి ఊర చెరువు నుండి పాక్ సాగర్ కి నాళా లేకపోవడం వల్ల వర్షానికి అక్కడున్న పరిసరప్రాంతాలు ముంపునకు గురై ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర్ణ పార్క్, గణనంద, ఆదిత్య పార్క్, నూజివీడు సీడ్స్, పరిసర ప్రాంతాల సమస్యను అతిత్వరగా పరిష్కరించాలని కోరారు. అలాగే కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలో నెలకొన్న పలు సమస్యలను కూడ పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెంటనే జిల్లా కలెక్టర్ స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జరిచేశారు. ఈ సమావేశంలో కొంపల్లి మాజీ సర్పంచ్ జిమ్మి దేవేందర్, పాల్గొన్నారు.

# ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటా : శంభీపూర్ క్రిష్ణ



దుండిగల్ మేజర్ న్యూస్ : ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ, వ్యాపరిస్తారానికి నిరంతరం కృషి చేస్తున్నామని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ అన్నారు. గురువారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణని నియోజకవర్గానికి చెందిన ప్రజలు, కాలనీ సభ్యులు, నాయకులు పలువురు కలిశారు. ఈ సందర్భంగా స్థానికంగా నెలకొన్న పలు సమస్యలను పరిష్కరించాలని వారు కోరగా ఆయన సానుకూలంగా స్పందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, ఎమ్మెల్యే కె.పి వివేకానంద దృష్టికి తీసుకెళ్ళి వారి సహాయ సహకారాలతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.

# సంతకాల సేకరణ..!

ముషీరాబాద్ మేజర్ న్యూస్ : బిఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి శ్రీను నాయక్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఇదే చిక్కడపల్లి లైబ్రరీలో రాహుల్ గాంధీ రేవంత్ రెడ్డిలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెస్తే రెండు లక్షల ఉద్యోగాలు ఏడాదిలోనే కల్పిస్తామని గద్దెనెక్కార.ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి రెండు సంవత్సరాలు గడుస్తున్న ఉద్యోగుల హామీని మరిచిపోయింది గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్షలో అవకతవకలకు సంబంధించిన కేసు విచారణను హైకోర్టు డివిజనల్ బెంచ్ ధర్మాసనం కుట్టివేసిన సందర్భంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారికి ఈ లక్ష మంది నిరుద్యోగుల సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నివేదిస్తామని లక్ష్య సంతకాల సేకరణ కార్యక్రమాన్ని సుమోటోగా స్వీకరించి నిరుద్యోగులకు న్యాయం కలిగే విధంగా హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి గారు అక్టోబర్ 15వ తారీకు నా ఈ కేసు తీర్పు ద్వారా నిరుద్యోగులకు న్యాయం చేయాలని సుమోటో కేసుగా స్వీకరించి డివిజన్ బెంచ్ లో ఉన్న గ్రూప్ వన్ మెయిన్స్ కేసును తిరస్కరించి స్కాంకు పాల్పడిన వారిని శిక్షించే విధంగా జ్యూడిషల్ కమిషన్ ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్వి నాయకులు మిద్దె సురేష్ గారు పాల్గొన్నారు.

# 150 మంది ప్రాణాలు కాపాడిన మహా చింతచెట్టు కింద స్మారక సభ

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : "ఫోరమ్ ఫర్ ఎ బెటర్ హైదరాబాద్" (ఎఫ్ బి హచ్) ఆధ్వర్యంలో, "సెంటర్ ఫర్ డెక్కన్ స్టడీస్" (సీడీఎస్) , పలు పౌరసమాజ సంస్థల సహకారంతో, వార్షిక జ్ఞాపక%-%ఐక్యత సభ నేడు ఉస్మానియా జనరల్ హాస్పిటల్, అఫ్జల్‌గంజ్‌లోని చారిత్రక చింత చెట్టు కింద నిర్వహించబడింది. 1908లో మూసీ వరదల సమయంలో దాదాపు 150 మందికి ప్రాణాధారం అయిన ఈ చెట్టు, మానవతా సేవకు ప్రతీకగా స్మరించబడింది.సభ ఆరంభంలో పండిట్ పరాశర్ మూసీ వరదలకు అంకితమైన హృద్యమైన లావణి గానం చేశారు.

ఉపాధ్యక్షుడు ఎం.హెచ్.రావు సభకు స్వాగతం పలికారు. అధ్యక్షుడు వేదకుమార్ మణికొండ అధ్యక్షత వహించారు. తన ప్రసంగంలో 2008లో ప్రారంభమైన ఈ జ్ఞాపక సభ ప్రతి సంవత్సరం నిరంతరంగా కొనసాగుతోందని గుర్తుచేశారు.కవి సంఘమిత్ర చెట్టు ఔదార్యాన్ని, మూసీ విషాదాన్ని పాట రూపంలో ఆలపించారు. ప్రముఖ సినీ చైర్మన్ వేదకుమార్ మణికొండ కృషిని కొనియాడారు.

## జయంతి వేడుక..!




మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ్109వ జయంతి వేడుక చిక్కడపల్లి లో జరి గింది. ఏకలవ్య ఫౌండేషన్ ఈ వేడుక నిర్వహించింది.వెంకట్ రావు చైర్మన్ పి.వేణుగోపాల్ రెడ్డి ఫౌండర్ పాల్గొన్నారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# బడంగ్‌పేట్ అధికారులు మొద్దు నిద్ర వీడాలి





▶▶ "వైఎస్ఆర్ కాలనీ వాసుల ఆవేదన ఘాటుగా..!"
▶▶ "గత ఎజెండాలో పెట్టిన పనులు ఇప్పటికీ పూర్తి కాలేదు.."
▶▶ "మురుగు నీటిలో మునుగుతున్న ప్రజలు..!"
▶▶ "కార్పొరేషన్ ఏ కాలనీలోకీ అడుగుపెట్టినా.. డ్రైనేజీనే స్వాగతం చేస్తోంది..!" ▶▶ "తూతూ మంత్రంగా గల్ఫర్ మెషిన్, కానీ డ్రైనేజీ డయా మాత్రం పెంచట్లేదు..!"

బాలాపూర్, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25): భారీ వర్షాలు కురిసిన ప్రతీసారీ వైఎస్ఆర్ కాలనీ రోడ్లు నదుల్లా మారుతున్నాయి. డ్రైనేజీ పొంగిపొర్లి రహదారులపైకి వచ్చేసరికి వాహనదారులు, బాటసారులు, స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వైయస్సార్ కాలనీ 24వ డివిజన్ ప్రజలు తీవ్ర అవస్థలకు, ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గత ఎజెండలో పెట్టిన పనులు ఇప్పటికి పూర్తి కాలేదు. ప్రభుత్వ యంత్రాంగం పట్టించుకోవడంలేదని స్థానికులు ఆవేదం వ్యక్తం చేస్తున్నారు. కాలనీ అంతా డ్రైనేజీ నీళ్లతో ముంచేత్తుతూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం స్పష్టమవుతోంది.

ఒకే పైప్‌లోకి పైనుంచి నీటి ఎక్కువున్న డయా ఫ్లో ను అన్నీ కలపడం వలన డ్రైనేజీ ఒత్తిడి పెరిగి మరింత ఉధృతమవుతోందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కింద ఉన్న నాలుగున్నర ఫీట్ల డయా లో డ్రైనేజీ కలిపితే డ్రైనేజీ వ్యవస్థ సర్దుబాటు అవుతుందన్నారు.
ఇప్పటికే కమిషనర్ సరస్వతి, డి.ఈ. వెంకన్న, శానిటేషన్ ఇన్స్పెక్టర్ యాదగిరిలను దాదాపు పదిసార్లు కలసి విజ్ఞప్తి చేసి, వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం శూన్యం..!గత డిసెంబర్లోనే రూ.25 లక్షలతో డ్రైనేజీ డయా పెంచే టెండర్ ఎజెండాలో పెట్టినా%౮% ఈ వరకు ఆమోదం గాలిలో కలిసిపోయిందిని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తపరిచారు.గల్ఫర్ మెషిన్‌తో ఆరు సార్లు శుభ్రం చేశారు.. కానీ ఫలితం ఏమీ లేదు. పరిస్థితి యథాతథంగానే ఉంది. కాలనీ ప్రజలు నీటిలో మునిగిపోతుంటే.. అధికారులు మాత్రం కళ్ళు మూసుకుని కూర్చున్నారు.

## పత్తి పంటకు రైతులు సూక్ష్మ పోషకాలను పిచికారి చేసుకోవాలిఏవో పెద్ది శ్రీనివాస్ గౌడ్



ఆమనగల్లు మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) రైతులు పత్తి పంటకు పోషకాలను పిచికారి చేసి చీడ,పీడ, క్రిమి కీటకాల నుండి పంటలను కాపాడుకోవాలని మండల వ్యవసాయ అధికారి శ్రీనివాస్ గౌడ్ కోరారు. గురువారం మండలంలోని ఆకుతోట పల్లి గ్రామానికి చెందిన రైతులు సాగుచేసిన పత్తి పంటను ఆయన రైతులతో కలిసి పరిశీలించిన అనంతరం మాట్లాడుతూ పత్తి పంటలో సూక్ష్మ పోషకాల లోపం అధికంగా ఉండడంతో పత్తి మొక్కలు ఎర్రబాడి చనిపోవడం జరుగుతుందని అన్నారు. పత్తి సాగుచేసిన రైతులు తప్పనిసరిగా పోషకాలను పిచికారి చేసి పత్తి పంటను కాపాడుకోవాలని సూచించారు. రైతులు పత్తి పంటకు పురుగుల మందులు అధికంగా పిచికారి చేయడం వల్ల పంట దిగుబడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందని చెప్పారు. రైతులుసూక్ష్మ పోషకాలను పిచికారి చేసి పంటలను కాపాడుకోవాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ రైతులు తదితరులున్నారు.

## చేవెళ్లలో దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25)ః దీనదయాల్ ఉపాధ్యాయ జయంతి కార్యక్రమాన్ని గురువారం భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు అత్తెల్లి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేవెళ్లలో నిర్వహించారు. ఈ కార్ర్యకమానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి హాజరై దీనదయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఎంపీ మాట్లాడుతూ..... పండిత్ దీనయాల్ ఉపాధ్యాయ జీవితంతం దేశం కోసం పరితపించారని, ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని సూచించారు. అనంతరం చేవెళ్ల పుష్కరిణీ అవరణలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో యవ నాయకులు వైభవ్‌రెడ్డి, బీజేపీ సీనియర్ నాయకులు కుంచం శ్రీనివాస్, వెంకట్‌రాంరెడ్డి, క్రిష్ణ, మధుసూన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, బాలయ్య, ప్రవీణ్‌రెడ్డి, శ్రీనివాస్, చంద్రశేఖర్‌రెడ్డి, మధుకర్‌రెడ్డి, క్రిష్ణమోహన్, బీరప్ప, శ్రీపతి, శ్రీనివాస్, యాదయ్య, కరుణాకర్, మహేశ్వర్‌రెడ్డి, నరేష్, బాలరాజు, క్రిష్ణారెడ్డి, మహేందర్, నాగరాజు, పాగ వెంకటేశ్, మిట్ట సంజీవరెడ్డి, రవి, జయసింహరెడ్డి, పవన్, హర్షిత్, రాము తదితరులు ఉన్నారు.

## కాత్యాయని దేవి అలంకారంలో దుర్గామాత



మాడ్గుల, మేజర్‌న్యూస్ (సెప్టెంబర్ 25): మాడ్గుల మండలం ఆర్కపల్లి గ్రామంలో దేవీశరన్నవరాత్రోత్సవాలు కన్నులపండువగా కొనసాగుతున్నాయి. ఉత్సవకమిటి సభ్యులు, దుర్గామాత మాలధాణ భక్తుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మండపంలో నాలుగోరోజు గురువారం దుర్గామాత కాత్యాయనీ దేవి అలంకారంతో భక్తులకు దర్శనమిచ్చారు.ఉత్సవాలలో భాగంగా పలువురు నాయకులు, గ్రామస్థులు , భక్తులు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో దీక్షా భక్తులు యాచారపు కాటంరాజు గౌడ్, మురుపోజు లక్ష్మణాచారి, యాచారపు బిక్కుగౌడ్, మురుపోజు ఐశ్వర్ చారి, యాచారపు సందీప్‌గౌడ్, మొకురాల మయాచారి, దండు కార్తీక్ గౌడ్, యాచారపు సిద్ధు గౌడ్, యాచారపు మణికంఠ గౌడ్, మొకురాల శివచారి తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్టు.. కిలో గంజాయి స్వాదీనం : సీఐ మధు



గంజాయితో పట్టుబడ్డ నిందితుడు

మంచాల, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25) : అక్రమంగా గంజాయి తరలిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ మధు తెలిపారు. సీఐ మధు తెలిపిన వివరాల ప్రకారం.. గంజాయి నిర్మూలన కోసం గురువారం ఆగపల్లి వద్ద వాహనాలు తనిఖీలు చేస్తుండగా చత్తీస్‌గఢ్ రాష్ట్రానికి చెందిన ప్రమోద్ కుమార్ (19) అనే వ్యక్తి గ్రామంలోని బస్టాండ్ వద్ద అనుమానస్పదంగా కనిపంచడంతో అతని వద్దకు వెళ్లి తనిఖీ చేయగా గంజాయితో పట్టుబడ్డాడు. అతని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు సీఐ తెలిపారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (సెప్టెంబర్ 25):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం, మామిడిపల్లి, రంగనాయకుల కాలనీలో నివాసం ఉంటున్న దిగుళ్ల ఎల్లస్వామికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. అతని కుమార్తె దిగుళ్ల మమత (22) హార్డ్వేర్ పార్క్ సమీపంలో ఉన్న అవిశీకరన్ కంపెనీలో హౌస్ కీపింగ్ గా పని చేస్తుంది. ఈనెల 23న ఉదయం 7గంటలకు డ్యూటీ కి వెళ్తున్నానని తన తండ్రికి చెప్పి ఇంటి నుండి వెళ్ళింది. కానీ తిరిగి రాలేదు. ఈ విషయంపై ఎల్లస్వామి తన కుమార్తె పనిచేస్తున్న కంపెనీ వద్దకు వెళ్లి అడుగగా, తన కుమార్తె డ్యూటీ ముగించుకొని రాత్రి 7గంటలకు ఇంటికి వెళ్లిపోయిందని సమాచారం ఇచ్చారు. దీంతో ఎల్లస్వామి తన కుమార్తె గురించి చుట్టుపక్కల ప్రాంతాలలో, బంధువుల వద్ద వెతికాడు. కానీ తన కూతురి ఆచూకీ లభ్యం కాకపోవడంతో తండ్రి పహాడి షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అతని ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు.

## గుఱ్ఱం పల్లి లో దుర్గామాత అవరణలో ఘనంగా అన్నదాన కార్యక్రమం





జిల్లేడు- చౌదరి గూడెం: మేజర్ న్యూస్:( సెప్టెంబరు:25): దుర్గామాత దీవెనలతో గ్రామస్థులకు అంతా మంచి జరుగాలి అని ఆ గ్రామ ఉప్పారి పద్మయ్యా అన్నారు. గ్రామములో నవ శక్తి యూత్ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహించారు అని ఆయన అన్నారు. రాత్రి గ్రామములో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించా మని మల్కని నవీన్ గౌడ్ తెలిపారు. నవశక్తి యూత్ అసోసియేషన్ ద్వారా అన్నికర్యక్రామాలు జరుపుతున్న మని నవీన్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కంగారి నవీన్ రెడ్డి, కావలిహరి, టి. మధుకర్ రెడ్డి, ఊప రీ శివకుమార్, మల్కనీ దేవేందర్ గౌడ్, మాల్కని రజనీకాంత్ గౌడ్, బుసం శెట్టి చెందు, కవలిసంతోష్ కుమార్, ఈ డిగి నందు గౌడ్, సుండు రాఘవేందర్, చిన్న కురువ శ్రీకాంత్, పులిమది బాణుప్రకష్, మల్క నీ బా నుగౌడ్, బైర ము పల్లి గణేశ్, పిచ్చకుంట్ల మహేష్, అయ్యబావి మహేష్, అయ్య బావి సురేశ్, అడాల రాజేష్, అయ్య బావి ప్రభాకర్, అన్నసరం రమేశ్, మహిళలు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్‌లో ఘనంగా పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు





తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( సెప్టెంబర్ 25) భారతీయ జనతా పార్టీ తుర్కయంజాల్ ఆధ్వర్యంలో పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా గురువారం తుర్కయంజాల్ మున్సిపల్ అధ్యక్షుడు ఎలిమినేటి నర్సింహా రెడ్డి ఆధ్వర్యంలో రాగన్నగూడలోని బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా బీజేపీ సీనియర్ నాయకులు కందాల బలుదేవ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ ఆడుజాడాలో నడవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో సహకార బ్యాంక్ వైస్ చైర్మన్ కొత్త రామ్ రెడ్డి, నోముల కార్తీక్ గౌడ్, మల్లెల ప్రేమ్, శ్రీకాంత్ రెడ్డి, రవీందర్ రెడ్డి, నందగిరి సురేష్, గుండా కృష్ణ, ధారా వెంకటేష్, నాగరాజు, దాసు, జ్ఞానేశ్వర్ చారీ, శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.